


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


రాజస్థాన్ బౌలర్లను ఉతికారేసిన మార్ష్, ఇంగ్లిస్..




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 135 | బుధవారం 20 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028




# మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ

**మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.262 కోట్లు విడుదల**

**మన తీరంలో మనదే బోటు..మనదే వేట**

**పొరుగు రాష్ట్రాల మత్స్యకారులకు స్థానం లేదు**

**సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ**

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం తుమ్మలపెంటలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.262 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. చరిత్రలో తొలిసారి రూ.262 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. రూ.3,256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. 'బోటూ మనదే.. వేటా మనదే' అని సీఎం అన్నారు. తీరం మనదే..

## ఢిల్లీలో కీలక సమావేశాలతో బిజీగా ఉన్న నాదెండ్ల మనోహర్

**రెండో రోజు చురుగ్గా సాగుతున్న నాదెండ్ల మనోహర్ ఢిల్లీ టూర్**

**కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ మిట్టల్ తో భేటీ**

**కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో కూడా సమావేశం**



ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఢిల్లీ పర్యటన రెండో రోజు అత్యంత చురుగ్గా సాగింది. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ధ్యేయంగా కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి డాక్టర్ నీరజ్ మిట్టల్, సంయుక్త కార్యదర్శి సుజాత శర్మలతో మంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలతో పాటు కేంద్ర,



## హైకోర్టు న్యాయమూర్తిపై ప్రచారం.. కేజ్రీవాల్ సహా ముగ్గురికి నోటీసులు

## మోదీ తీరుపై నార్వే జర్నలిస్టు అసంతృప్తి..

**ఘాటుగా సమాధానం ఇచ్చిన విదేశాంగ శాఖ అధికారి**



- ప్రధాని మోదీ నార్వే పర్యటనలో చెలరేగిన వివాదం
- ప్రశ్నలు పట్టించుకోకుండా వెళ్లారంటూ మోదీపై జర్నలిస్ట్ విమర్శ
- విదేశాంగ శాఖ బ్రీఫింగ్‌లో భారత ప్రజాస్వామ్యంపై జర్నలిస్ట్ ప్రశ్నలు
- 'కోర్టుకు వెళ్లండి' అంటూ ఘాటుగా బదులిచ్చిన భారత అధికారి
- సోషల్ మీడియాలో వైరల్ అయిన దౌత్యాధికారి సమాధానం

## ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆస్పత్రిలో సైకో హాల్‌చల్

ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆస్పత్రిలో నేడు (మంగళవారం) తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైద్యం కోసం వచ్చిన ఓ వ్యక్తి ఒక్కసారిగా సైకోలా ప్రవర్తించాడు. ఆస్పత్రి ప్రాంగణంలో సర్జికల్ కత్తితో హల్‌చల్ చేస్తూ భయాందోళనలు సృష్టించాడు. అతడి దాడిలో ఇద్దరికి గాయాలు కావడంతో ఆస్పత్రి సిబ్బంది, రోగులు పరుగులు తీశారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన ఓ వ్యక్తి ఈ రోజు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాడు. మొదట సాధారణ రోగిలా



కనిపించిన అతడు కొద్దిసేపటికే ఆగ్రహానికి లోనయ్యాడు. తనకు వెంటనే చికిత్స చేయాలంటూ ఆస్పత్రి సిబ్బందిపై కేకలు వేయడం ప్రారంభించాడు. అనంతరం అక్కడే ఉన్న సర్జికల్ కత్తి తీసుకుని

## దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది..

- మోదీ విదేశీ పర్యటనలపై విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ
- దేశంపై పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడుతుందని హెచ్చరిక
- ఆర్థిక సంక్షోభం సామాన్యులనే దెబ్బతీస్తుందని వ్యాఖ్య
- అదానీ, అంబానీలు, మోదీ ప్యాలెస్‌లో సురక్షితంగా ఉంటారని విమర్శ

**మోదీ విధానాలపై రాహుల్ గాంధీ ఫైర్**



## మమతా బెనర్జీకి షాక్..

**ఉపఎన్నిక బరిలో చేతులెత్తేసిన సొంత పార్టీ నేత జహంగీర్**

పశ్చిమ బెంగాల్‌లోని ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గ రీపో లింగ్‌కు కేవలం రెండు రోజుల ముందు అనూహ్య



- ఫాల్తా అసెంబ్లీ రీ-పోలింగ్‌కు మరో రెండ్రోజులు
- టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ పోటీ నుంచి విరమణ
- భవిష్యత్తులో కూడా ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటన
- మమత మేనల్లుడు అభిషేక్‌కు జహంగీర్ సన్నిహితుడు

## తెలంగాణ నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

**ప్రభుత్వ ఉద్యోగాల వయోపరిమితి పెంపు**



- 34 నుంచి 44 ఏళ్లకు పెంపు
- నిరుద్యోగుల వినతుల మేరకు ఉత్తర్వులు
- ఏడాది పాటు వచ్చే అన్ని నోటిఫికేషన్లకు వర్తింపు
- నియామకాల ఆలస్యం వల్ల నష్టపోయిన అభ్యర్థులకు లబ్ధి
- యూనిఫాం సర్వీసుల ఉద్యోగాలకు పెంపు వర్తించదు


తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి గరిష్ఠ వయోపరిమితిని మరో పదేళ్ల పాటు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం సాధారణ ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి గరిష్ఠ వయోపరిమితి 34 ఏళ్లుగా ఉంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇది ఇప్పుడు 44 ఏళ్లకు పెరిగింది.

# కృష్ణా నదిపై 100 పడవలతో వచ్చిన మత్స్యకారులు..

**స్వాగతం పలికిన మంత్రి నారా లోకేష్**



- ఏపీలో మత్స్యకార భరోసా నిధుల విడుదల
- నిధులు విడుదల చేసినందుకు సీఎంకు మత్స్యకారుల కృతజ్ఞతలు
- కృష్ణానదిలో 100 పడవలతో వినూత్న ర్యాలీ
- ఉండవల్లి వద్ద మత్స్యకారులతో మాట్లాడిన మంత్రి నారా లోకేష్
- ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా



## గ్రామకంఠ ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్

**లింక్ డాక్యుమెంట్లు లేకుంటే స్వీయ ధ్రువీకరణ**

**ఉత్తర్వులు జారీ చే సిన ప్రభుత్వం**

గ్రామకంఠం భూముల్లోని ఇళ్లు, నివాస స్థలాల రిజిస్ట్రేషన్‌లోని సంక్లిష్టతలను తొలగిస్తూ సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. వెబ్‌ల్యాండ్ రికార్డు ప్రాతిపదికన, గ్రామకంఠంలోని భూముల సర్వే నంబర్లు నిషేధ జాబితాలో ఉన్నా, అందులో నివాసాలు, ఖాళీ ఇంటిస్థలాలు, వారసత్వంగా వచ్చిన భూములు ఉంటే, నిర్దిష్ట డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్

## రెస్టారెంట్‌లో కాల్పులు

**నలుగురు మృతి..8మందికి తీవ్ర గాయాలు**

తుర్కియేలో దారుణం చోటుచేసుకుంది. 17 ఏళ్ల ఓ యువకుడు రెస్టారెంట్‌లో తుపాకితో కాల్పులకు తెగబడ్డాడు. ఈ కాల్పుల్లో నలుగురు చనిపోగా.. 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. దక్షిణ తుర్కియేలోని మెర్సిన్ సిటీలో సోమవారం ఈ ఘోరం చోటుచేసుకుంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. 17 ఏళ్ల ఓ యువకుడు సోమవారం రాత్రి టార్సస్‌లోని ఓ రెస్టారెంట్‌లోకి ప్రవేశించాడు.

# గ్రామకంఠ ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్

చేయాలని సోమవారం రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ మార్గదర్శకాలు జారీ చేశారు. అయితే, ఈ అంశానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా అవే మార్గదర్శకాల అమలుకు మంగళవారం ఉత్తర్వులు (జీవో నం. 297) జారీ చేశారు. గ్రామకంఠంలోని నివాస స్థలాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లకు అనుమతిస్తూ 2015 నుంచి ఇచ్చిన జీవోలు 187, 361తోపాటు,

2023 మార్చి 31, ఈ ఏడాది ఫిబ్రవరి 17న ఇచ్చిన సర్క్యులర్ మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్లు చేయాలని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలకు దిశానిర్దేశం చేశారు. వెబ్‌ల్యాండ్ రికార్డు ప్రకారం ఓ ఆస్తి గ్రామకంఠం సర్వే నంబర్‌లో ఉంటే దాని సంబంధం లేకుండా, అది నిషేధ జాబితాలో ఉన్నప్పటికీ ఆ ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయాలి. గ్రామకంఠం సర్వే నంబర్‌లో ఉన్న ఆస్తికి లింకు డాక్యుమెంట్ ఉంటే దాని ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాలి. గ్రామకంఠం లోని నివాసిత ప్రాంతం లో ఉన్న ఆస్తికి ఎలాంటి లింకు డాక్యుమెంట్ లేకున్నా , ఆస్తిపన్ను రశీదును ప్రామాణికంగా తీసుకుని రిజిస్ట్రేషన్ చేయాలి. పట్టణ గ్రామకంఠాల పరిధిలో వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలాలు ఉండి, అవి సుదీర్ఘకాలం ఖాళీగా ఉండి, వాటికి ఎలాంటి లింకు డాక్యుమెంట్స్, ఆస్తిపన్ను రశీదులు లేకున్నా ఆ భూమికి సంబంధించి ఖాళీస్థలం పన్ను రశీదు, ఇతర డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకోవాలి. డాక్యుమెంట్లు లేనప్పుడు.. ఆ భూమి, లేదా ఆస్తి తనకు వారసత్వంగా వచ్చిందని, అది తన పొజిషన్‌లోనే ఉందని, నిషేధ జాబితాలో లేదని సంబంధిత వ్యక్తి నుంచి స్వీయ ధ్రువీకరణ తీసుకోవాలి.

# కృష్ణా నదిపై 100 పడవలతో వచ్చిన మత్స్యకారులు..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మత్స్యకారులు వినూత్న రీతిలో తమ కృతజ్ఞతలు తెలియజేశారు. 'మత్స్యకార భరోసా' సంక్షేమ పథకం కింద నిధులు విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపేందుకు వందలాది మంది మత్స్యకారులు సుమారు 100 పడవల్లో కృష్ణానది మీదుగా ఉండవల్లిలోని సీఎం నివాసానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా నదిలో పడవల ర్యాలీతో సందడి చేశారు.పడవలపై తరలివచ్చిన మత్స్యకారులను రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఆత్మీయంగా ఆహ్వానించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ప్రజాప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలిపారు. వారి అభిమానానికి మంత్రి లోకేష్ చలించిపోయారు. ఈ ఘటనపై నారా లోకేష్ సోషల్ మీడియాలో స్పందించారు. "మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రజాప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోంది. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చాను. గంగపుత్రులు చూపిన ఈ అరుదైన కృతజ్ఞత, వారి అభిమానం వెలకట్టలేనిది" అని లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను కూడా ఆయన పంచుకున్నారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల మత్స్యకారులు వ్యక్తం చేసిన ఆనందం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# ఢిల్లీలో కీలక సమావేశాలతో బిజీగా ఉన్న నాదెండ్ల మనోహర్

రాష్ట్రాల మధ్య సరఫరా వ్యవస్థ సమన్వయంపై లోతుగా చర్చించారు. అనంతరం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో మర్యాదపూర్వకంగా భేటీ అయి, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు, సరుకులు అందించేందుకు కేంద్ర సహకారాన్ని కోరారు. తమ ప్రభుత్వానికి ప్రజల ప్రయోజనాలే అత్యంత ప్రాధాన్యమని, పౌరసరఫరాల వ్యవస్థను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు వేగవంతం చేస్తున్నామని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ చర్చలపై కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించినట్లు తెలుస్తోంది.

# విశాఖలో వైరల్ అవుతున్న గోల్డ్ కలర్ కారు...

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో గత రెండు రోజులుగా ఓ బంగారు వర్ణపు కారు అందరినీ ఆకట్టుకుంటోంది. విశాఖలోని బీచ్ రోడ్డులో నిలిచిన ఈ కారు ప్రత్యేక ఆకర్షణంగా మారింది. బంగారు రంగుతో ఈ కారు మెరుస్తుండటంతో చాలామంది దానిని చూసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. కొంతమంది ఈ కారుతో సెల్ఫీలు దిగుతున్నారు. కారు యజమాని ఈ కారుకు బంగారు రంగు వేయించారు.యజమాని రవి మాట్లాడుతూ, తమకు జ్యువెల్లరీ వ్యాపారం ఉందని, అందుకే కారుకు బంగారపు రంగు వేయించినట్లు చెప్పారు. ఈ కారు తెలుగు రంగులో వచ్చిందని, కానీ విశాఖలోనే బంగారపు రంగును వేయించానని చెప్పారు. దీని కోసం రూ.1 లక్ష ఖర్చయిందని, పూర్తవడానికి నెల రోజులు పట్టిందని వెల్లడించారు. బంగారపు రంగు వేయడానికి ప్రత్యేకంగా కారణమేమీ లేదని, సరదాగా వేయించానని అన్నారు. దీనికి ఐదేళ్లు గ్యారెంటీ ఇచ్చినట్లు చెప్పారు.

# భూసార ఆరోగ్య పరిరక్షణలో శ్రద్ధ అవసరం

ఈ నేపథ్యంలో నిర్వహించిన రైతు నేస్తం 92వ ఎపిసోడ్ కార్యక్రమంలో రాష్ట్రంలోని సుమారు 1,600 వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యంతో రైతులు, వ్యవసాయ అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి, ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ భాష, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం ఎరువులు పంపిణీ చేసారు. అనంతరం పచ్చిరొట్ట పంటల సాగు, జిప్సం వాడకం ద్వారా భూసార ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి రైతులకు సాంకేతిక వివరాలు తెలియజేశారు. ఃార్యక్రమంలో భాగంగా వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయినప్పటికీ వ్యవసాయంపై ఆసక్తితో ఆయిల్‌పామ్ సాగు చేస్తూ మంచి లాభాలు పొందుతున్న ఖమ్మం జిల్లా రఘునాథపల్లి రైతు మహేష్ తన అనుభవాలను వివరించారు. జిప్సం వాడకం ద్వారా క్షార ప్రభావిత భూముల్లో సాధించిన ఫలితాలను, ఉద్యాన పంటల్లో వచ్చిన లాభాలను సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి వివరించారు. అలాగే పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనుము సాగు ద్వారా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించిన అనుభవాలను సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన మహేందర్, నిజామాబాద్ జిల్లా ఆలూరు గ్రామానికి చెందిన సూర్యరెడ్డి రైతులతో పంచుకున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భూసార ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పంట దిగుబడుల్లో నేల ఆరోగ్యం కీలకపాత్ర పోషిస్తుందని, రైతులు భూసార పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భూమిలో సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో పచ్చిరొట్ట పంటలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు చెప్పారు. సాయిల్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ పథకం ద్వారా 90 శాతం సబ్సిడీపై జిప్సం ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 11,456 మెట్రిక్ టన్నుల జిప్సం పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసినట్లు, ఇప్పటికే 10 జిల్లాల్లో 3,523 మెట్రిక్ టన్నుల జిప్సం అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. బ్సిడీపై అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం ఎరువులపై క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమం చివరలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన రైతులు అడిగిన సాగు సంబంధిత సందేహాలకు వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సమాధానాలు ఇచ్చారు.

# హైకోర్టు న్యాయమూర్తిపై ప్రచారం.. కేజ్రీవాల్ సహా ముగ్గురికి నోటీసులు

### మద్యం పాలసీ కేసు విచారణకు సంబంధించి న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు

### కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభించిన జస్టిస్ సూర్యకాంత శర్మ

### కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్‌లకు నోటీసులు

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యల కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మద్యం పాలసీ కేసు విచారణకు సంబంధించి జస్టిస్ స్వర్ణకాంత శర్మను ప్రణాళిక ప్రకారం సోషల్ మీడియాలో లక్ష్యంగా చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించి ముగ్గురికి కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది.జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యల కేసుపై జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ రవీందర్ దుదేజాలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. అనంతరం ముగ్గురికి కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోపు సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఆగస్టు 4వ తేదీకి వాయిదా వేసింది. మద్యం పాలసీ కేసును విచారిస్తున్న జస్టిస్ స్వర్ణకాంత శర్మను ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, వారి మద్దతుదారులు లక్ష్యంగా చేసుకున్నారు. సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు, వీడియోలు పెట్టారు. ఓ విద్యాసంస్థలో జస్టిస్ స్వర్ణకాంత శర్మ మాట్లాడిన పాత వీడియోను ఎడిట్ చేసి, ఆమె ఓ రాజకీయ పార్టీకి అనుకూలంగా మాట్లాడుతున్నట్లుగా తప్పుగా ప్రచారం చేశారు. ఆమె ఈ కేసును నిష్పక్షపాతంగా విచారించలేరని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఆ ప్రచారంపై జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై దుష్ప్రచారం సాగించారనే ఆరోపణలపై గురువారం స్వచ్ఛందంగా కోర్టు ధిక్కరణ చర్యలను ప్రారంభించారు. అదే సమయంలో ఈ కేసు విచారణ నుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించారు.

# మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ

బోటు మనదే.. వేటా మనదే.. రాజీలేదు. ఎవరైనా వస్తే రానిచ్చే పరిస్థితి లేదు. భయపడేది లేదు. ఎవరి కోసమో మన జీవనోపాధి కోల్పోవడమేంటి? మన తీరంపై మనకే హక్కులుంటాయన్నారు. పొరుగు రాష్ట్రాలు రావడానికి లేదు. బోటు చొరబడగానే కలెక్టర్‌కు మెసేజ్ వస్తుంది. మెసేజ్ రాగానే అప్రమత్తమవుతాం.. ఎవరినీ రానివ్వం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మత్స్యకారులకు ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక భరోసా ఇస్తున్నాం. చరిత్రలో తొలిసారిగా రూ.260 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో వేశాం. గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్ల సాయం అందించాం. ఇవాళ 1,30,796 కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయం అందించాం. 2014-19లో మత్స్యసంపద ఉత్పత్తి 19.18శాతం పెరిగింది. కానీ, వైకాపా హయాంలో నాలుగు రెట్లు పడిపోయింది. వ్యవసాయం, నిర్మాణ రంగం తర్వాత.. మత్స్య సంపదపైనే ఎక్కువ మంది ఆధారపడ్డారు. దేశంలో రొయ్యల ఉత్పత్తిలో 80శాతం ఏపీ నుంచే ప్రపంచానికి ఎగుమతి అవుతున్నాయి. సముద్రపు నీటితో సీవీడ్ కల్చర్ చేస్తే డబ్బులే.. డబ్బులు. మగవాళ్లు వేటకు వెళ్తే.. మహిళలు సీవీడ్ పండించాలి. మహిళలకు ఆదాయం పెంచే మార్గాలు సూచిస్తున్నా.. పాటించండి. మత్స్యకారుల జీవితాలు మెరుగుపడాలి. వారి జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత ఈ ప్రభుత్వానిదని సీఎం అన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు ఇబ్బందులు ఉండవన్నారు. జువ్వలదిన్నె హార్బర్‌ను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. 'జువ్వలదిన్నె హార్బర్ మీ సొంతం.. నకిలీ ప్రచారాలు నమ్మొద్దన్నారు. చేపలు తింటే డయాబెటిస్ రాదన్నారు. 'మీ చేపల ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేస్తా' అని అన్నారు. 200 మెకనైజ్డ్ బోట్ల మంజూరుతో పాటు రాయితీ ఇస్తామన్నారు. ఆక్వాను ఎక్కువ చేయాలని సీఎం పేర్కొన్నారు. వైసీపీ హయాంలో మత్స్యకారుల సాయాన్ని రూపాయి కూడా పెంచలేదని సీఎం విమర్శించారు. 2019-24 మధ్య జగన్ విధ్వంసకర పాలన చేశారని మండిపడ్డారు. 18 నెలల్లో తిరుపతి నుంచి బుల్లెట్ వాహనాలు తయారీ మొదలవనుందని తెలిపారు. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ మాట్లాడుతున్నట్లు వెల్లడించారు. టీడీపీ డీఎన్‌ఏలో బీసీలు ఉన్నారని.. మనది తిరుగులేని అనుబంధమని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. పరిశ్రమలు, అభివృద్ధిని గొడ్డలి పార్టీ ఓర్వలేకపోతోందన్నారు. సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టులో స్థానికులకే ఉద్యోగాలు అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

### తండ్రి సంపాదించిన ఆస్తిపై కూతురికి హక్కు ఉంటుందా?

ఒక వ్యక్తి తన జీవితకాలంలో సంపాదించుకున్న ఆస్తి (స్వార్జితం)పై పూర్తి హక్కులు ఆయనకే ఉంటాయి. ఆ ఆస్తిని తన ఇష్టానుసారం ఎవరికైనా అమ్మవచ్చు, బహుమతిగా ఇవ్వవచ్చు లేదా వీలునామా ద్వారా రాసివ్వొచ్చు. ఆయన జీవించి ఉండగా చేసిన ఇటువంటి లావాదేవీలను, ఆయన మరణానంతరం వారసులు ప్రశ్నించడానికి చట్టపరంగా అవకాశం ఉండదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది..

దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో పర్యటిస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. సొంత నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన చురువా హనుమాన్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. దేశంలో సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ప్రజలను బయటకు వెళ్లొద్దని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయనేమో ప్రపంచమంతా చుట్టేస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. ముందుముందు దేశంపై ఒక పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడబోతోందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. "రాబోయే ఆర్థిక సంక్షోభం అదానీ, అంబానీ, మోదీని ఏమీ చేయలేదు. వాళ్లంతా తమ ప్యాలెస్‌లలో భద్రంగా ఉంటారు. కానీ దేశ యువత, సామాన్య ప్రజలు దీనివల్ల తీవ్రంగా దెబ్బతింటారు. ఇంతకుముందెన్నడూ చూడని భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని దేశం చూడబోతోంది. కష్టకాలం ముందుంది. మోదీ ఆర్థిక విధానాలే ఇందుకు కారణం" అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ ఐదు దేశాల దౌత్య పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి ఇటలీ చేరుకోనున్నారు. అంతకుముందే ఆయన యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే దేశాల పర్యటనలను పూర్తి చేసుకున్నారు. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశం రానున్న రోజుల్లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోనుందని మోదీ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. బంగారం కొనొద్దని, ప్రజా రవాణాను వినియోగించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విదేశీ పర్యటనలను వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ తాజాగా ఆయన్ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు.

## మమతా బెనర్జీకి షాక్..

పరిణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ అభిషేక్ బెనర్జీకి అత్యంత సన్నిహితుడైన జహంగీర్ ఖాన్ మంగళవారం సంచలన ప్రకటన చేశారు. తాను ఈ ఉపఎన్నికలో పోటీ నుంచి వైదొలగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయబోనని స్పష్టం చేశారు.మమతా బెనర్జీ మేనల్లుడు ప్రాతినిధ్యం వహిస్తున్న డైమండ్ హార్బర్ లోక్‌సభ పరిధిలోకి వచ్చే ఈ ఫాల్టా నియోజకవర్గ ప్రచారంలో టీఎంసీ అగ్రనేతలు ఎవరూ పెద్దగా పాల్గొనకపోవడం అప్పట్లోనే పలు అనుమానాలకు తావిచ్చింది. ఈ నేపథ్యంలో జహంగీర్ ఎందుకు తప్పుకొన్నారనేది ఆసక్తికరంగా మారింది. కారణాలను మాత్రం ఆయన అధికారికంగా వెల్లడించలేదు. బెంగాల్‌లోని 293 స్థానాల అసెంబ్లీ ఫలితాలు మే 4నే విడుదలయ్యాయి. అయితే ఫాల్టా నియోజకవర్గంలో మాత్రం పోలింగ్‌లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి బటన్ ఉన్నచోట స్టికర్ వేసినట్లుగా ప్రచారం జరిగింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం విచారణ జరిపి రీపోలింగ్‌కు ఆదేశించింది.

# తెలంగాణ కేబినేట్ భేటీ 23కు వాయిదా ?

ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసరలో ప్రారంభం కానున్న 'సరస్వతి అంత్య పుష్కరాలు' కావడం గమనార్హం. అదే సమయంలో, ఈ కేబినెట్ భేటీని కేవలం వాయిదా వేయడమే కాకుండా, హైదరాబాద్ వెలుపల మరో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. 'బాసర సరస్వతి అంత్య పుష్కరాలు' ఈ నెల 21వ తేదీన ప్రారంభం కానున్నాయి. గోదావరి నది తీరాన వెలసిన బాసర క్షేత్రంలో జరిగే ఈ అంత్య పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ చరిత్రాత్మక వేడుకకు రాష్ట్ర మంత్రివర్గంలోని మెజార్టీ మంత్రులు హాజరు కానున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం, పుష్కరాల పనులను పర్యవేక్షించడం మంత్రులకు విధిగా మారింది. మంత్రులంతా పుష్కరాల పనుల్లో, అధికారిక పర్యటనల్లో నిమగ్నమవ్వడం, బాసరకు వెళ్లనుండటంతో.. అదే రోజు నిర్వహించాలనుకున్న కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేయడమే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ నెల 23వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లో కేబినెట్ సమావేశాన్ని నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. రాజధాని హైదరాబాద్‌లోని సచివాలయానికే పరిమితం కాకుండా, ప్రజలకు, పుణ్యక్షేత్రాలకు దగ్గరగా పాలనను తీసుకెళ్లాలనే ఆలోచనలో భాగంగానే ఈ వ్యూహాన్ని రచిస్తున్నారు. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్న ఈ పవిత్ర క్షేత్రంలో కేబినెట్ భేటీ నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక, రాజకీయ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లవచ్చని సీఎం భావిస్తున్నారు. గతంలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో కలిసి మేడారంలో కేబినెట్ సమావేశాన్ని నిర్వహించారు. అక్కడికక్కడే జాతర ఏర్పాట్లు, భక్తుల సౌకర్యాలు, నిధుల విడుదలపై కీలక నిర్ణయాలు తీసుకుని రికార్డు సృష్టించారు. ఇప్పుడు అదే తరహా వ్యూహాన్ని యాదగిరిగుట్ట లోనూ అమలు చేయాలని చూస్తున్నారు. దీనివల్ల స్థానిక సమస్యలపై తక్షణమే స్పందించే అవకాశం లభిస్తుందని నమ్ముతున్నారు. బాసర అంత్య పుష్కరాల కారణంగా ఈ నెల 21న జరగాల్సిన కేబినెట్ వాయిదా పడటం, దానిని ఈ నెల 23న యాదగిరిగుట్టకు మార్చాలని యోచించడం అందులో భాగమే. అయితే ఈ మార్పుపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## మోదీ తీరుపై నార్వే జర్నలిస్టు అసంతృప్తి...

ప్రధాని నరేంద్ర మోదీ నార్వే పర్యటనలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. భారత ప్రజాస్వామ్యం, మీడియా స్వేచ్ఛపై ప్రశ్నలు లేవనెత్తిన ఓ నార్వేజియన్ జర్నలిస్టుకు, భారత విదేశాంగ శాఖ అధికారి ఘాటుగా సమాధానమిచ్చారు. 'ఏమైనా సమస్యలుంటే కోర్టుకు వెళ్లండి' అంటూ ఆయన ఇచ్చిన జవాబు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఐరోపా పర్యటనలో భాగంగా ఓస్లోలో ప్రధాని మోదీ, నార్వే ప్రధాని జోనాస్ గార్ స్టోర్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్వే ప్రధాని ప్రశ్నలకు సమాధానమిచ్చినా, మోదీ మాత్రం ప్రశ్నలను పట్టించుకోకుండా వెళ్లిపోయారు. దీనిపై నార్వేజియన్ జర్నలిస్ట్ హెల్లె లింగ్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ తన ప్రశ్నను స్వీకరించలేదని ఆమె ఆరోపించారరు.అనంతరం భారత విదేశాంగ శాఖ నిర్వహించిన మీడియా సమావేశంలో అదే జర్నలిస్ట్ పాల్గొన్నారు. భారత ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, పత్రికా స్వేచ్ఛ వంటి అంశాలపై ఆమె ప్రశ్నలు సంధించారు. దీంతో ఆమెకు, విదేశాంగ శాఖ కార్యదర్శి (వెస్ట్) సిబి జార్జ్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సిబి జార్జ్ తన సమాధానంలో భారత ప్రజాస్వామ్య వ్యవస్థను బలంగా సమర్థించారు. భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పించిందని, న్యాయం కోసం ఆర్టికల్ 32, 226 కింద కోర్టులకు వెళ్లే స్వేచ్ఛ ఉందని స్పష్టం చేశారు. కొంతమంది విదేశీ విమర్శకులు "అజ్ఞాన ఎన్జీవోలు" ఇచ్చే నివేదికలపై ఆధారపడి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఏవైనా సమస్యలుంటే కోర్టును ఆశ్రయించాలని ఆమెకు సూచించారు. జర్నలిస్ట్ పదేపదే అడ్డుతగలడంతో సిబి జార్జ్ కాస్త అసహనానికి గురయ్యారు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, భారత దౌత్యాధికారి ఇచ్చిన బలమైన సమాధానంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆస్పత్రిలో సైకో హల్‌చల్

వైద్యులు, సిబ్బందిపై బెదిరింపులకు దిగాడు. కత్తితో దాడి చేసేందుకు యత్నించడంతో సిబ్బంది, రోగులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటకు పరుగులు తీశారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఇద్దరిపై సైకో కత్తితో దాడి చేయగా వారికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో ఆస్పత్రి ఆవరణలో భయానక వాతావరణం నెలకొంది. స్థానికులు అప్రమత్తమై సైకోను ఎట్టకేలకు పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న ఘట్‌కేసర్ పోలీసులు సైకోను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. గాయపడిన వారికి ఆస్పత్రిలోనే చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి మానసిక పరిస్థితిపై ఆరా తీస్తున్నారు.

# రెస్టారెంట్‌లో కాల్పులు

వెంట తెచ్చుకున్న షాట్ గన్‌తో రెస్టారెంట్‌లోని వారిపై కాల్పులకు తెగబడ్డాడు. అనంతరం అక్కడినుంచి పరారయ్యాడు. ఈ కాల్పుల్లో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన వారిని రెస్టారెంట్ యజమాని, రెస్టారెంట్ సిబ్బంది, పశువుల కాపరి, ట్రక్ డ్రైవర్‌గా గుర్తించారు. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసు బృందాలు పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నాయి.

# పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యం

పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేవాదుల, ఎస్ఎల్‌బీసీ, సీతారామ ప్రాజెక్టులతో సమాన ప్రాధాన్యం ఇస్తామని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డి పనులు 90శాతం పూర్తి అయ్యాయన్నది అసత్యమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. భూసేకరణ లేకుండానే టెండర్లు పిలిచారని విమర్శించారు. మంగళవారం సచివాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. పాలమూరుకు కేసీఆర్ హయాంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని చెప్పుకొచ్చారు. జూరాల ప్రాజెక్టులో పూడిక తొలగించి నిల్వ సామర్థ్యం పెంచుతున్నట్లు తెలిపారు. జూరాల అభివృద్ధికి ప్రతిపాదనలు చేశామని వివరించారు. వర్షాకాలానికి ముందే చెరువుల్లో పూడికతీత పనులు చేపడతామని స్పష్టం చేశారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 1226 గ్రామాలకు తాగునీరు అందిస్తామని తెలిపారు. 15 రోజుల్లో మరోసారి ప్రగతి సమీక్ష నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

## తెలంగాణ నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

ఈ అదనపు వయో సడలింపు నిబంధన ఏడాది పాటు రానున్న అన్ని నోటిఫికేషన్లకు వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యోగాల భర్తీలో జరిగిన ఆలస్యం, కరోనా మహమ్మారి, నోటిఫికేషన్లు రాకపోవడం వంటి కారణాల వల్ల ఎంతోమంది నిరుద్యోగులు వయోపరిమితి దాటిపోయి నష్టపోయారు. ఈ నేపథ్యంలో వయోపరిమితిని పెంచాలంటూ నిరుద్యోగ యువత, అభ్యర్థుల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన వినతులను సానుకూలంగా పరిశీలించిన ప్రభుత్వం ఈ పదేళ్ల సడలింపు ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

# విద్యార్థులకు యూనిఫాం దుస్తుల క్లాత్ మంజూరు.



**రుద్రవరం ప్రతినిధి మే 19 (నంది పత్రిక):** మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేసే ఉచిత యూనిఫాం దుస్తులు క్లాత్ మండల స్టాక్ పాయింట్‌కు చేరుకున్నట్లు మండల విద్యాశాఖాధికారులు వెంకటస్వామి రెడ్డి మరియు లక్ష్మీ లు తెలిపారు. నూతన విద్యా సంవత్సరానికి గానూ మండలంలోని 2,018 మంది బాలురు, 2,315 మంది బాలికలు.. మొత్తం 4,333 మంది విద్యార్థులకు ఈ దుస్తులు మంజూరయ్యాయని, ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి మూడు జతల చొప్పున యూనిఫాం క్లాత్‌ను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్‌కు చేరుకున్న ఈ దుస్తులను త్వరలోనే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా విద్యార్థులందరికీ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖాధికారులు తెలిపారు.

# స్పోర్ట్స్ బార్ అసోసియేషన్ మేరకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి...



**నంది పత్రిక ఆత్మకూరు.....** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం బార్ అసోసియేషన్ ఆహ్వాన మేరకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఈరోజు ఆత్మకూరు పట్టణంలోని ఎన్టీఆర్ కెవికె స్టేడియం విజిట్ కి విచ్చేయున్నారు స్పోర్ట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రేడియం. నూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ ప స్పిల్. మున్నా. కోకో కోచ్ మహబూబ్. టైక్వాండో కోచ్ కాజా హుస్సేన్ తైక్వాండో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జనాబ్. నాయబ్. సయ్యద్. ఆసదుల్లా వీరందరూ కలిసి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆత్మకూరు ప్రభుత్వ హై స్కూల్ గ్రౌండ్ నందు ఎన్టీఆర్ స్టేడియం డెవలప్మెంట్ చేస్తూ ఆత్మకూరు మండలంలోని యువకులను స్పోర్ట్స్ లో రాష్ట్రంలోనే మొదటి స్థానంగా స్పోర్ట్స్ లో ఉంటూ ఆత్మకూరు మండలానికి మంచి పేరు తెచ్చే విధంగా స్పోర్ట్స్ లో యువత ముందుండాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం టిడిపి సీనియర్ నాయకులు న్యాయవాది గోవిందరెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య.



**రుద్రవరం ప్రతినిధి మే 19 (నంది పత్రిక):** మండల కేంద్రం రుద్రవరంలో మంగళవారం 'బడి పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుపేటలో విద్యార్థుల చేరికలపై ఉపాధ్యాయులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహిమాన్ మాట్లాడుతూ... 5 సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డను ప్రభుత్వ బడిలో చేర్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బడి వయసు పిల్లలెవరూ బడికి దూరం కాకూడదని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు, యూనిఫార్ములు, షూస్, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం మరియు డిజిటల్ బోధన వంటి అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయని, ప్రైవేట్‌కు దీటుగా లభిస్తున్న ఈ నాణ్యమైన విద్యను తల్లిదండ్రులంతా సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగవీణ, ఎంపీడీఓ ఎన్. భాగ్యలక్ష్మి, ఎంఈఓ-× ఎం. వెంకటస్వామి రెడ్డి, ఎంఈఓ ఎన్. లక్ష్మి, హెచ్ఎం ఎన్. వెంకటరమణ, ప్రభుత్వ పాఠశాలల మరియు అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలలో పిల్లలను చేర్పించండి



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 19:** బడి ఈడు కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ, వారికి అవగాహన కల్పించాలన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరులో మంగళవారం తాసిల్దార్ పద్మావతమ్మ, మండల విద్యాశాఖ అధికారి యశోద విద్యా శాఖకు చెందిన అధికారులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో వీవర్స్ కాలనీ లోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఐదు సంవత్సరములు పైబడిన పిల్లల తల్లిదండ్రులతో అధికారులు మాట్లాడారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్న అధికారుల సూచన మేరకు ఐదు మంది పిల్లలను స్థానిక ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమే తడవుగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడంతో, అధికారులు చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇచ్చాయి. ఈ సందర్భంగా తాసిల్దారు పద్మావతమ్మ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యాబోధన జరుగుతుందని పేర్కొన్నారు. క్వాలిఫై టీచర్లతో పాఠశాలల్లో విద్యా బోధన జరుగుతుందన్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలని అన్నారు. పాఠశాలల్లో విశాలమైన గదులు అన్ని వసతులను సౌకర్యాలను ప్రభుత్వం కల్పించడం జరిగిందని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి యశోద మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల కోసం ప్రభుత్వం న్యూమరసి ద్వారా ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. దీనివల్ల పాఠశాల లో విద్యార్థులు చదవడం రాయడంతో పాటు ప్రాథమిక లెక్కలు నేర్చుకొని సామర్థ్యం పెంచడమే లక్ష్యమని అన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చక్కని యూనిఫామ్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు రుచికరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు రావాలని మండల విద్యాశాఖ అధికారి యశోద విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,



భాస్కర్ రెడ్డి సుధాకర్ రెడ్డి, సీఆర్పీలు అజ్మతుల్లా, రాజశేఖర్,శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మహబూబ్బాషా అంగన్వాడి టీచర్లు ఆనందమ్మ, సునీత, రామేశ్వరమ్మ,శశికళ తదితరులు పాల్గొన్నారు



# రుద్రవరంలో నేడు మెడికల్ షాపుల బంద్!

## రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న మెడికల్ షాప్ యజమానులు.



**రుద్రవరం ప్రతినిధి మే 19 (నంది పత్రిక):** ఆల్ ఇండియా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు నేడు (మే 20) నిర్వహించబోయే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రుద్రవరం మండలంలోని మెడికల్ షాపుల యజమానులు బంద్‌కు పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాలను, కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్లను నిలిపివేయాలని, అలాగే నకిలీ మందుల అమ్మకాలను పూర్తిగా అరికట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మండల మెడికల్ షాపుల యజమానులు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ నాగ శేషయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమానులు టంగుటూరు శ్రీనివాసులు, గుండా వీర శేఖర్, పెరుమాళ్ళ వెంకట సుబ్రమణ్యం, రాచమడుగు సతీష్, ఎండపల్లి ప్రభాకర్, పవన్ తదితర మెడికల్ షాపుల యజమానులు పాల్గొన్నారు. సమ్మె కారణంగా రోగులకు కలిగే అసౌకర్యానికి తాము విచారిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# పూడికతీతతో పునర్జీవం పొందుతున్న రామసముద్రం కుంట





**-ఉపాధి హామీ పనులతో రైతులకు నీటి భరోసా**

**-గ్రామస్తులు - అధికారుల సమిష్టి కృషితో సాగుకు కొత్త ఊపు**

**నంద్యాల ప్రతినిధి. మే 19 . (నంది పత్రిక ):** నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలంలోని తరిగోపుల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చిన్న మజర గ్రామం రామసముద్రం. చిన్న గ్రామమే అయినప్పటికీ వ్యవసాయ ఆధారిత జీవన విధానంతో ప్రత్యేక గుర్తింపు పొందింది. గ్రామ పరిసరాల్లో ప్రధానంగా మినుములు, మొక్కజొన్న, కంది, పెసలు వంటి పంటలను రైతులు సాగు చేస్తుంటారు. వ్యవసాయమే గ్రామ ప్రజల జీవనాధారం. అలాంటి గ్రామానికి ఊపిరిలా నిలిచింది "రామసముద్రం కుంట". దాదాపు 12.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కుంట గ్రామానికి ప్రధాన జలవనరుగా ఎన్నో ఏళ్లుగా రైతాంగాన్ని ఆదుకుంటోంది. గ్రామంలోని బావులు, బోర్లు ఈ కుంట నీటిపైనే ఆధారపడి ఉన్నాయి. కుంటలో నీరు సమృద్ధిగా ఉంటే భూగర్భ జలమట్టాలు పెరిగి బావుల్లో, బోర్లలో నీరు నిలకడగా ఉండేది. దీంతో రైతులు పంటలు సాగు చేసి కుటుంబాలను పోషించుకునేవారు. అయితే గత కొంతకాలంగా కుంటలో పూడిక పేరుకుపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయింది. కుంటకు ప్రత్యేకంగా కాలువలు లేకపోవడంతో చుట్టుపక్కల పొలాల్లో పడే వర్షపు నీరే ప్రధాన ఆధారం. కానీ పూడిక కారణంగా వర్షపు నీరు నిలవకపోవడంతో కుంట త్వరగా ఎండిపోతుండేది. ఫలితంగా గ్రామంలోని బావులు, బోర్లలో నీటి మట్టం పడిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కుంట కింద సుమారు 200 నుండి 250 ఎకరాల వరకు వ్యవసాయ భూములు సాగులో ఉన్నాయి. కాలువల సౌకర్యం లేకపోయినా రైతులు మోటార్ల ద్వారా కుంట నీటిని, బావులు మరియు బోర్ల నీటిని ఉపయోగించి సాగు కొనసాగిస్తున్నారు. గ్రామంలోని దాదాపు 150 కుటుంబాలు ప్రత్యక్షంగా ఈ నీటి వనరుపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. రైతుల ఇబ్బందులను గుర్తించిన గ్రామస్థులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పరిస్థితిని పరిశీలించిన అధికారులు గ్రామ ప్రజలతో సమావేశమై శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 3.30 లక్షల వ్యయంతో రామసముద్రం కుంటలో పూడికతీత పనులకు ఆమోదం తెలుపుతూ వెంటనే పనులు ప్రారంభించారు. ఈ వారం నుంచే కుంటలో పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ 140 నుండి 150 మంది వరకు గ్రామీణ శ్రామికులు ఉపాధి పనుల్లో పాల్గొంటున్నారు. ఒకవైపు గ్రామీణులకు ఉపాధి లభిస్తుండగా, మరోవైపు గ్రామానికి జీవనాడిగా ఉన్న కుంట పునరుద్ధరణ దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కుంటలు కేవలం నీటి వనరులు మాత్రమే కావుడ అవి రైతుల జీవనాధారం. రామసముద్రం కుంట పూడికతీత ద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు మళ్లీ నీటి భద్రత కలుగుతుంది. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలకు అవసరమైన శాశ్వత ఆస్తులు సృష్టించడం ప్రభుత్వ లక్ష్యం. ప్రజలు, అధికారులు కలిసి పనిచేస్తే గ్రామాభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది" అని తెలిపారు. పూడికతీత పనులు పూర్తయితే మళ్లీ కుంట పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేసుకుని బావులు, బోర్లలో నీరు పెరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. "మళ్లీ పాత రోజుల్లా మా పొలాలు పచ్చగా మారతాయి" అంటూ గ్రామ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒక చిన్న గ్రామంలో ప్రారంభమైన ఈ మార్పుడ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలైతే గ్రామీణ జీవన విధానంలో ఎంత పెద్ద మార్పు తీసుకురాగలవో చూపిస్తున్న విజయగాథగా నిలుస్తోంది.



# సర్కారు బడిలో చదవండి.. ఉన్నత శిఖరాలు అధిరోహించండి హెచ్ఎం బాల గుర్రప్ప



**రుద్రవరం ప్రతినిధి మే 19 (నంది పత్రిక):** రుద్రవరం మండలం కోటకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేరికల కొరకు మంగళవారం ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడి వయసు పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో లభించే నాణ్యమైన విద్య, డిజిటల్ బోధన మరియు అందుబాటులో ఉన్న ఉచిత వసతులపై విస్తృత అవగాహన కల్పించి, పిల్లలను సర్కారు బడిలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలగురప్ప, ఉపాధ్యాయులు లక్ష్మీకాంత రెడ్డి, భాస్కర్, సుబ్బయ్య, శ్రీనివాసులు, వీరనారాయణ, జి.వి. లక్ష్మమ్మ, సావిత్రి మేడమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆకస్మికంగా ఎరువుల దుకాణాల తనిఖీ.

**రుద్రవరం ప్రతినిధి మే 19 (నంది పత్రిక):** రుద్రవరం మండలం లోని ఆలమూరు గ్రామం లో ఉన్న పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ ఉపసంచాలకులు విజయ శేఖర్ మాట్లాడుతూ ఎరువుల డీలర్స్ అందరూ తప్పనిసరిగా బిల్ బుక్స్ స్టాక్ రిజిస్టర్ పట్టిక తప్పనిసరిగా మెయింటైన్ చేయాలనీ సూచించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయించిన బ్లాక్ మార్కెట్ కి తరలించిన ఫర్టిలైజర్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుని లైసెన్స్ లు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్ కు సంబందించిన ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచామని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు మరియు సునీల్ కుమార్,దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



# పాస్టర్ అభినయ్ దర్శన్ పై దాడి ఓ డ్రామా అని తేల్చిన పోలీసులు

పాస్టర్ అభినయ్ దర్శన్‌పై హత్యాయత్నం కేసులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. అతనిపై దాడి జరగలేదని, అదంతా ప్రణాళిక ప్రకారం ఆడిన పెద్ద నాటకంగా పోలీసులు తేల్చారు. సింపతీ కోసం, ఇతర వ్యక్తిగత కారణాలతో అతను ఈ హైడ్రామాకు తెరలేపినట్లు పోలీసులు గుర్తించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో అభినయ్ దర్శన్‌పై హత్యాయత్నం జరిగినట్లు కేసు నమోదైంది.

# జీవితం ఒక రంగుల రాట్నం



**నంది పత్రిక:**మనిషి జీవితంలో కాలం చక్రం ముఖ్యమైంది చక్రం పైన కదిలే రంగుల రాట్నమే జీవితం.కాల చక్రం క్షణ కాలం నిన్ను ఆకాశానికి తీసుకెళ్తుంది.మరు క్షణంలోనే నేల పైకి లాగుతుందిపైకి వెళుతున్నప్పుడు కలిగే సంతోషంకిందికి వచ్చినప్పుడు కలిగే కలవరంరెండు క్షణ కాలం ముచ్చట్లేనని గుర్తు చేస్తూ సాగుతుంది.జీవనపయనంజీవితంలో కష్ట సుఖాలు కలిమి లేములు కావడి కుండలేకలిమి అనే రంగు వెలిగిపోతుంటేలేమి అనే రంగు వెక్కిరిస్తోందికష్ట సుఖాల రంగులన్నీ కలిపి జీవితంలో నాటకాలుఆడిస్తాయిజీవితం.ఒక నాటకంమనిషిపాత్రలు పోషించాలి.బాధ్యతలుఅనుబంధాలు కొనసాగించాలి.జీవితం సంఘర్షణల మయంసవాళు ్ప్రతిసవాళ్లుసమస్యలుసంక్షోభాలచక్రబంధంలో చిక్కుకొని సుఖ దుఃఖాలు అనుభవించాలి.లక్ష్య సాధనలో విఫలమైతే ఏడవకు రెట్టింపైన ఉత్సాహంతో విజృంబించు సామర్థ్యాన్ని నిరూపించు విజయాన్ని చేపట్టు పడిపోయాయని బాధపడకుపైకిలేచేసమయంవస్తుంది.గెలిచాననే గర్వం వద్దుపతనం చెందే కాలం ఉంటుంది.జీవితమంటే సుఖాలుమెరుపులు కష్టాల మబ్బులు దాటుకుంటూ వెళ్ళాలిజీవితం పూల బాట కాదుముళ్ళ బాటను దాటుతూ వెళ్ళాలిజీవితమనే రంగుల రాట్నంలో సమతుల్యత కోల్పోవద్దు.జీవితం కేవలం భౌతిక రూపం కాదు నిరంతరం ప్రవహించేజీవన స్రవంతి ఆప్రవాహంలోప్రతి హృదయానికి సుమధుర అనుభూతుల పరిమళాలు ఉంటాయి.కాలం అనే తోటలో సమస్యల ఎండ తీవ్రతకు ఆశల రేకులు వాడిపోవచ్చుకానీ అంతరాత్మలో దాగి ఉన్నఆత్మవిశ్వాసంజీవితాంతంఉంటుంది.జీవితంలో బాధలు గాయాలనుండి సహనమనే అద్భుత సుగంధం జనిస్తుంది.నలుగురికి ప్రేమపంచడంతోజీవితం పరిమళభరిత మౌతుంది.స్వార్ధపు చీకట్లను చీల్చుకుంటూఆశయాల అమృతాన్ని చిలకరిస్తూ రేపటికి గెలుపుకు నేడే పునాది వేస్తూ జీవించడమే జీవిత పరమార్ధం మనం కనుమరుగైన మనం వదిలి వెళ్లిన మంచితనపు జ్ఞాపకాలుజగత్తులో అంతర్లీనంగా ఉంటాయి.జన్మకు సార్ధకతను ఇస్తూధైర్యంగా ముందుకు సాగడమే జీవితచక్రంఉజ్వలభవిష్యత్తుజీవితానికి ఆశఅనేవెలుగునివ్వాలి.ప్రగతిశీల సమాజ నిర్మాణమే నీకర్తవ్యం కావాలి.అంతరాలు ఎరగని సామాజిక సమరసతను స్వాగతిద్దామానవీయ పరిమళాల ప్రగతికి పురోగతికి బాట వేద్దాం.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం,కాలమిస్ట్ రచయిత,మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి,మాజీ కరెస్పాండెంట్ ,జస్టిస్ కుమారయ్య లా కాలేజీ కరీంనగర్.

# వేసవి సెలవుల్లోనూ ప్రత్యేక తరగతులు

## -విద్యారంగంలో విద్యా దీపం

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి



**కాశినాయన, మే 19 (నంది పత్రిక):**ఒకవైపు ఎండలు మండు తున్నాయి. బయటికి రావా లంటేనే ప్రజలు భయపడుతున్నారు. మరోవైపు బాలలు పగటి ఉష్ణోగ్రతలు తట్టుకోలేక చెరువులు జలాశయాలు వద్దకు వెళ్లి ప్రాణాలు మీదికి తెచ్చుకొనే పరిస్థితులు ఉన్నవి.ఇలాంటి పరిస్థితులలో ఎండైనా, అలసటైనా మా ప్రయాణం విద్యార్థుల భవిష్యత్తు కోసమే అంటూ కాశి నాయన మండలంలోని రెడ్డి కొట్టాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి పరిమళ జ్యోతి హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి సెలవులు వృధా కాకుండా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలనే సంకల్పంతో వేసవి సెలవుల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. రెడ్డి కొట్టాల పాఠశాలలో జరుగుతున్న ప్రత్యేక తరగతులకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభిస్తున్నది. ఈ వేసవి విజ్ఞాన తరగతులకు సుమారు 50 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. ఉదయం 8 గంటల నుండి 11:30 వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేక తరగతుల్లో డ్రాయింగ్ పేపర్ క్రాఫ్ట్ ఐటమ్స్ స్పోకెన్ ఇంగ్లీష్ బోధిస్తున్నారు. విద్యార్థులు చాలా క్రియాత్మకంగా పాల్గొంటున్నారు.ఈరోజు హరిత ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ అయినటువంటి డాక్టర్ కాటూరు ఫణి రాజ కుమార్ సహకారంతో బండి పరిమళ జ్యోతి విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు తోడ్పడే5000 రూపాయల విలువ చేసే డ్రాయింగ్ పుస్తకాలు ,కలర్ పెన్సిల్స్ 50 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజ కుమార్ పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని, హరిత ఫౌండేషన్ సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డాక్టర్ ఫణి రాజ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# గిరిజన ప్రాంతాలలో జన్ బాగేదారి

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 19 :** జన బాగే దారి, సబ్సే దూర్, సబ్సే పహలే ద్వారా గిరిజన ప్రాంతాలలో గ్రామసభలు నిర్వహించాలన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారపరెడ్డి గుంట చెంచుగూడెంలో అధికారులు గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు తమ సమస్యలను అధికారుల ముందు ప్రస్తావించారు. చెంచుగూడెం లో ఇల్లు నిర్మించాలని నీటి సౌకర్యం కల్పించాలని అక్కడక్కడ వీధి దీపాలు వెలగడం లేదని ఫిర్యాదు చేశారు. కాలనీలో ఒక బోరు మాత్రమే ఉందని ఆ బోర్లు కూడా భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, అందులో నుండి గంటసేపు మాత్రమే నీళ్లు వస్తాయి అని, తర్వాత నీళ్లు రావాలంటే గంట సేపు వరకు వేచి ఉండాలని పేర్కొన్నారు. అటవీ శాఖ క్యాంప్ ఆఫీస్ వద్ద ఒక బోరు ఉందని అది కూడా కిలోమీటర్ దూరంలోనే ఉందని పేర్కొన్నారు. ఆ బోరు ద్వారా విద్యుత్ మోటారు ఏర్పాటు చేసి, గూడెం వరకు పైప్ లైన్లు ఏర్పాటు చేస్తే నీటి కొరత తీరుతుందని పేర్కొన్నారు. జల జీవన్ పథకం ద్వారా గూడెంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతామని గ్రామీణ నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీనరసింహ గిరిజనులకు వివరించారు. గిరిజన గూడెంలలో అందరము ఉపాధి పనులకు వెళ్తున్నామని, ఇందుకు సంబంధించి ఫోటోల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం వల్ల తమకు ఇబ్బందిగా ఉందని గిరిజనులు పేర్కొన్నారు. ఫోటోల విధానాన్ని తొలగించాలని అధికారులను కోరారు. ఈ విషయంపై అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ వసుధా రెడ్డి మాట్లాడుతూ ఉపాధి పనులలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, అక్రమాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పద్ధతిని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఫోటోలో తొలగింపు విధానం సాధ్యం కాదని గిరిజనులకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట్రాముడు తోపాటు హౌసింగ్,వెలుగు, వైద్య శాఖలకు సంబంధించిన క్రింది స్థాయి అధికారులు పాల్గొన్నారు. తర్వాత ఈర్నపాడు గ్రామానికి సమీపంలో ఉన్న నాయుని చెరువు చెంచుగూడెంలో కూడా అధికారులు గ్రామసభ నిర్వహించారు. గూడెంలో రోడ్లు నిర్మించాలని, పక్క గృహాలు నిర్మించాలని గిరిజనులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.



# డ్రై సోయింగ్ తో పంట భూములకు రక్షణ



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 19:** ఫ్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ విధానంతో పంట భూములకు రక్షణ ఏర్పడుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో ఫ్రీ మాన్సూన్ డ్రైవ్ సోయింగ్ విధానం పై ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ తొలకరి వర్షాలు కుడిచే ముందు భూమి ఎండ తీవ్రత ప్రభావం నుంచి రక్షించేందుకు ఫ్రీమాన్సూన్ డ్రై షోయింగ్ విధానం రైతులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ఏడాది ఎల్ నీలో ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని అందుకుగాను ఈ పద్ధతి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి రైతు పంటలు వేసే ముందు తప్పనిసరిగా నవధాన్యాల సాగును చేపట్టాలని సూచించారు. వివిధ రకాల విత్తనాలతో భూమిలో సాగు చేయడం వల్ల పచ్చిరొట్టగా ఉపయోగపడే కాకుండా నేలలో సేంద్రియ కర్బనం పెరిగి భూమి సారవంతం అవుతుందని తెలిపారు. తద్వారా మొక్కలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభించి తదుపరి వేసే పంటలకు అధిక దిగుబడులు సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం కలాం, ఏఈఓ లక్ష్మయ్య, వి ఏ ఏ శ్రీనివాస్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈశ్వరయ్య, శ్రీ కుమార్ లక్ష్మీ, సౌజన్య తో పాటు రైతులు పాల్గొన్నారు.




# కాలువలో శవమై తేలిన పంజాబీ గాయని

పంజాబీ యువ గాయని, మేకప్ ఆర్టిస్ట్ ఇందర్ కౌర్ (29) దారుణ హత్యకు గురయ్యారు. కొద్దిరోజులుగా కనిపించకుండా పోయిన ఆమె మృతదేహాన్ని లూధియానాలోని ఓ కాలువలో పోలీసులు గుర్తించారు. ఆమెను కిడ్నాప్ చేసి హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా, ఈ కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు మంగళవారం వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే, లూధియానాలోని జమాల్‌పూర్ నివాసి అయిన ఇందర్ కౌర్, మే 13న తన కారులో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు, కెనడాలో నివసించే సుఖ్‌విందర్ సింగ్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించారు. అతనికి సహకరించారన్న ఆరోపణలపై సుఖ్‌విందర్ తండ్రి ప్రీతం సింగ్, స్నేహితుడు కరమ్‌జీత్ సింగ్‌లను అరెస్ట్ చేశారు. సుమారు మూడేళ్ల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో సుఖ్‌విందర్‌తో ఇందర్ కౌర్‌కు పరిచయం ఏర్పడింది. అయితే, అతనికి అప్పటికే పెళ్లయి పిల్లలు ఉన్నారని తెలియడంతో ఆమె అతనితో సంబంధాన్ని తెంచుకుంది. దీన్ని జీర్ణించుకోలేని సుఖ్‌విందర్, ఆమెను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడు. ఆమె నిరాకరించడంతోనే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హత్య చేసేందుకే సుఖ్‌విందర్ కెనడా నుంచి నేపాల్ మీదుగా పంజాబ్ వచ్చాడని, పథకం ప్రకారం ఆమెను హత్య చేయించి తిరిగి కెనడాకు పారిపోయాడని పోలీసులు తెలిపారు.

# కూలీలను ఇబ్బందులకు గురిచేసే యాప్ను రద్దు చేయాలి

## - సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ



**కొత్తపల్లి - నంది పత్రిక:** వికసిత్ భారత్ జీ రాంజీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రెండు పూటలా ఫోటో యాప్ కూలీలకు ఇబ్బంది పడుతున్నారని, కూలీలను ఇబ్బందులకు గురిచేసే యాప్ను రద్దు చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలో ఎ దురుపాడు గ్రామశివారుల్లో కాలువల పనిచేస్తున్న కూలీలతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో 30 శాతం అలవెన్స్ కూలీలకు రోజువారి మాస్టర్లోకలపాలని, రోజువారి కూలీ రూ.600 ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని, వంద రోజులు పని దాటిన వారందరికీ గడ్డపార పనిముట్లు ఇవ్వాలని, పనిచేసే చోట మెడికల్ కిట్లు మజ్జిగ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రమాదాలు జరిగి మరణించిన వారికి రూ 30 లక్షలు ఇవ్వాలని, గాయపడిన వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని మూడు కిలోమీటర్లు దాటిన ఉపాధి కూలీలకు రవాణా చార్జీలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే మంజూరు చేయాలన్నారు. కొత్తపల్లి మండలంలోని లిఫ్ట్ ఇరిగేషన్ కింద రైతుల పొలాల కాలువల పూడికల తీత చేపట్టాలని అన్నారు.ఉపాధి శ్రామికులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రమళ్ళ ఏసన్న. దిబ్బన్న, శ్రీనివాసులు, రవి, వెంకటేశ్వర్లు, సుబ్బలక్ష్మమ్మ, స్వరూప, శ్రీలక్ష్మీ మార్తమ్మ, లక్ష్మీదేవి, పార్వతమ్మ. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని వ్యతిరేకిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు..



**నంది పత్రిక ఆత్మకూరు...** నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నూతన అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకుని విద్యా వ్యవస్థను మరియు పేద ప్రజలను ఆదుకోవాలని ఆత్మకూరుమండలం ఎంఈఓ 1 మేరీ మరియు ఎంఈఓ 2 అయూబ్ కు వినతి పత్రం అందజేసిన ూాూఆూాస్టూడెంట్స్ ఫెడరేషన్ యూనియన్ నాయకులు వర్ధన్, సునీల్, హేమంతులు వినతిపత్రం ద్వారా తెలియజేసినారు

# నంద్యాలలో దళిత అమరులకు నివాళులు అర్పించిన ఫిరోజ్ & దళిత సంఘ నాయకులు

**వైసీపీ హయాంలో దళితులు నిత్యం దాడులు వివక్షకు గురైతే, కూటమి ప్రభుత్వం రాగానే దళితుల సంక్షేమానికి తోడ్పాడుతున్నాం భారతరత్న డీతీ అంబేద్కర్ విగ్రహాన్ని నంద్యాల నడిబొడ్డున ఆవిష్కరించి వారికీ తగిన గౌరవం అందించాం -చీఎం ఫిరోజ్**



**నంద్యాల సిటీ బ్యూరో మే 19 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేత దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్యకు గురైన ఘటనను స్మరించుకుంటూ, ఆయనకు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీఎం ఫిరోజ్ మరియు దళిత సంఘ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చీఎం ఫిరోజ్ మాట్లాడుతూ, జగన్ రెడ్డి పాలనలో దళితులపై దాడులు, హత్యలు అత్యధికంగా జరిగాయని ఆరోపించారు. వైసీపీ నాయకుల చేత వీధి సుబ్రహ్మణ్యం హత్యకు గురై "డోర్ డెలివరీ" చేసిన ఘటన రాష్ట్రాన్ని కలచివేసిందన్నారు. అలాగే కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు డా. సుధాకర్ ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. వీరు కేవలం బాధితులు మాత్రమే కాదని, దళిత అమరులని కొనియాడారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 200 మందికి పైగా దళితులు హత్యలకు గురయ్యారని, దళితులకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళిత సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.దళిత మహిళలపై అత్యాచారాలు, అన్యాయాలు పెరిగినా వైసీపీ నాయకత్వం స్పందించలేదని మండిపడ్డారు.సామాజిక న్యాయం పేరుతో అధికారంలోకి వచ్చి, దళితుల హక్కులను కాలరాశారని విమర్శించారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, అదే దళిత సమాజాన్ని అణగదొక్కడం దుర్మార్గమని అన్నారు.దళితులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోలేదని, దళితులకు ఇచ్చిన హామీల అమలులో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. జగన్ ప్రభుత్వ పాలన అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా సాగిందని, నిరుద్యోగం, భూమి సమస్యలు, విద్యా అవకాశాల లోపం దళిత యువత భవిష్యత్తును దెబ్బతీసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం జరగలేదని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. నంద్యాలలో 20 ఏళ్లుగా ఊరికి బయట ఉన్న డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పట్టణ నడిబొడ్డున ఆవిష్కరించామని పేర్కొన్నారు.అనంతరం అమరులైన దళిత బాధితులకు ఘన నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు అడ్వకేట్ బాలస్వామి, వీనూరా బెనర్జీ,లక్ష్మణ్ దండోరా,మాజీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల. శ్రీరాములు, జిల్లా కార్యదర్శి సౌభాగ్య, ఎస్సి సెల్ నాయకులు జయప్రకాశ్, జోసెఫ్, రవి,పావణి,మల్లెల భాస్కర్, నాగేశ్వర రావు, ప్రభాకర్, రాజశేఖర్, సురేష్, సురేష్, సగినాల తిమ్మయ్య, గురు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ సమావేశమునకు హాజరైన డిసిసి అధ్యక్షులు అడ్వకెట్ క్రాంతి నాయుడు బోయ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి కాంగ్రెస్ సమావేశమునకు హాజరైన కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ ఈ సమావేశంలో రాష్ట్రము నందులు వివిధ జిల్లాల నుండి వచ్చిన వివిధ పార్టీల నాయకులు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరడమైనది. కర్నూలు జిల్లా నుండి సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష ,నియోజకవర్గాల కోఆర్డినేటర్లు ఎం కాశీం వలి, అనంతరత్నం మాదిగ, జిల్లా అనుబంధ విభాగాల చైర్మన్లు ఓ బి సి సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, గోనెగండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముల్లా ఖాసీం వల్లి, రాజశేఖర్ ఆచారి మొదలగువారు విజయవాడ సమావేశమునకు హాజరయ్యారు.

## అభినయ్ దర్శన్ పై దాడి అమానుషం




**బనగానపల్లె మే 19నందిపత్రిక** భరోసా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ క్రైస్తవ సేవకుడు అభినయ్ దర్శన్ పై వివక్షరహితముగా దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి పేర్కొన్నారు మంగళవారం బనగానపల్లె పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు దళిత క్రైస్తవులపై దాడులు అధికమయ్యాయని ఆరోపించారు అల్లూరి సీతారామరాజు జిల్లా కొత్తగూడెం మండలంలో వినయ్ దర్శన్ దళిత క్రైస్తవ సమస్యలపై పాదయాత్ర చేస్తుండగా దాడి చేయడం హేమమైన చర్య అని ఖండించారు నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు గాజుల గౌస్ పీరా పాల్గొన్నారు

## స్వర్ణ గ్రామ వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన.. ఎంపీడీవో డి. గోపికృష్ణ



**జూపాడుబంగ్లా: మే: 19 : (నంది పత్రిక)** స్వర్ణ గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో డి. గోపికృష్ణ సూచించారు. మండల పరిధిలోని తంగడంచ గ్రామం స్వర్ణ గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం హాజరు పట్టికను, రికార్డులను పరిశీలించి. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డి. గోపికృష్ణ మాట్లాడుతూ స్వర్ణగ్రామ వార్డు సచివాలయంలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేసుకోవాలని, సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని మెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు. దీంతో సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కై పోరాడిన నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య..సిపిఎం



**కోయిలకుంట్ల మే 19 నందిపత్రిక** కోయిలకుంట్ల పట్టణంలోని స్థానిక ఎల్ ఎం పి కాంపౌండ్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాములమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఏం సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీల సమస్యలపై మొదటి నుండి పోరాటం చేసి వ్యవసాయ కార్మిక సంఘాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపచేసిన మహా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య గారు అని కొనియాడారు. ఆయన పుట్టిన కుటుంబం ధనవంతుల కుటుంబం అయినా పేదల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అని తనకున్న వందలాది ఎకరాల భూములు పేదలకు పంచడం జరిగింది అన్నారు. పేదల కోసం నిరంతరం పరితపించే సుందరయ్య గారు తనకు పిల్లలు పుట్టకుండా త్యాగం చేసిన మహానుభావుడు. దక్షిణాది రాష్ట్రాలలో సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేసిన మొదటి వ్యక్తి అని, తను ఎంపీగా గెలిచిన తర్వాత సాధారణంగా సైకిల్ పై పార్లమెంటుకు వెళ్లే వారని ఇప్పటికీ దేశ చరిత్రలో ఆయనను ఆదర్శ రాజకీయ నాయకుడని చరిత్ర లో నిలబడి పోయారు అన్నారు. ఆయన స్ఫూర్తితో రైతులు, కార్మికులు ,వ్యవసాయ కూలీలసమస్యలపై రాబోవు కాలంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దిబ్బరాజు, నరసింహుడు, ప్రమీల, మార్తమ్మ, జోసఫ్ ,అచ్చమ్మ, లక్ష్మీదేవి, సుశీల, శోభ రాణి, గజ్జలమ్మ, రాణి,మురళి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేద్దాం.

### -నిరాడంబరతకు జీవితానికి మారుపేరు సుందరయ్య.

**బేతంచెర్ల మే 19 (నందిపత్రిక ).** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ఎర్రజెండా చేతపట్టిన ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నిరాడంబర జీవితానికి ఆదర్శం కామ్రేడ్ సుందరయ్యనే అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య, బి. రామాంజనేయులు ఎస్ ఖాజా బాష అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వర్ధంతి సందర్భంగా బేతంచర్ల పాత బస్టాండ్ సిపిఎం పార్టీ ఆఫీసు నందు పార్టీ నాయకులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం సీనియర్ నాయకులు వై ఎల్లయ్య,సిఐటియు నాయకురాలు ఎ. నాగేంద్రమ్మ,సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో గొప్ప సంపన్న భూస్వామ్య కుటుంబంలో జన్మించిన పుచ్చలపల్లి సుందర రామిరెడ్డి, ఆయన కుటుంబంలో ఆయన ఇంట్లో పని చేసే బడుగు బలహీన వర్గాల వారి పట్ల కుటుంబ సభ్యులు సమాజం చూస్తున్న అసమానతలను చూసి చలించిపోయి విద్యార్థి దశలోనే అందరూ సమానంగా జీవించాలి అందరూ సమానమని ఆనాడే తన కుటుంబం నుండి పోరాటం మొదలుపెట్టి సమ న్యాయం చేసి తన వేల ఎకరాలను భూములేని నిరుపేదలైన దళితులు బడుగు బలహీన వర్గాల వారికి పంచి ఇచ్చిన గొప్ప యోధుడు సంఘసంస్కర్త అని వారు కొనియాడారు. కామ్రేడ్ సుందరయ్య ఆచరించిన పొదుపు భావనకు ఇప్పుడు మన పాలకులు ప్రజలకు ఉపదేశిస్తున్న పొదుపు మాటలకు ఎంతో వ్యత్యాసం ఉంది అని అన్నారు. ఆయన ఆచరించిన నిరాడంబరతకు పొదుపు పైన జీవితం ప్రజలకు ప్రకృతికి మేలు చేసే సంకల్పం నుండి వచ్చాయని ఇప్పుడు మన పాలకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలోని చంద్రబాబు వారేదో గొప్పలు చేస్తున్నట్టు ఇందులో పొదుపు చేస్తున్నట్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోయి ప్రజల పైన వేల కోట్ల భారాలు వేస్తూ సంపన్నులకు మాత్రమే కోట్ల రూపాయల దోచిపెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించడమే కామ్రేడ్ సుందరయ్యకు మనమిచ్చే గొప్ప ఘన నివాళి అని వారు అన్నారు. రోజురోజుకు డీఎల్ పెట్రోల్ గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో లేకుండా ఆకాశాన్ని అడుతుంటే వాటిని నియంత్రించక పోగ ప్రజలపై భారాలు మోపడం సరైనది కాదని వారన్నారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు స్పందించి పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించి పెంచినడీజిల్ పెట్రోల్ ధరలను ఉపసంహరించుకోవాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ప్రజలపై బారా లు వేయకుండా సుభిక్ష పరిపాలన అందించాలని లేదంటే భవిష్యత్తులో కామ్రేడ్ సుందరయ్య పోరాట స్ఫూర్తిని ఆచరణతో ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎస్ రహమతుల్లా, జె శ్రీనివాసులు, ఎస్ కే భాష,రామచంద్రుడు, తిరుమలేష్, మధు, రామళ్లకోట మద్దయ్య, మహేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మున్ని, జయమ్మ, శేషు, వెంకట్రాంరెడ్డి, రాజు, రామాంజనేయులు, రషీద్ భాష, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి కూలీల భద్రత ఎక్కడ.. సిపిఐ మండిపాటు





### ఉపాధి పనుల్లో కనిపించని అధికారుల పర్యవేక్షణ సిపిఐ

### ఉపాధి హామీ పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన సిపిఐ బృందం

**బద్వేల్ మే 19నంది పత్రిక :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు భద్రత కరువైందని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, వారి బృందం ఉపాధి కూలీలు చేస్తున్న పనులను పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోరుమామిళ్ల సిపిఐ మండల బృందం పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీలో చేస్తున్న ఉపాధి హామీ పథకం,పేరు మార్చి, నిధుల కోతలతో పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వంఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలను కల్పించాలి కోరారు.ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా, పేరు మార్చి, నిధులు తగ్గించి నిర్వీర్యం చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని, కూలీలతో మాట్లాడి వారి సమస్యలు, ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండుతున్న ఎండల్లో గంటల తరబడి పనిచేస్తున్న మహిళలు, వృద్ధులు, దినసరి కూలీలకు తాగునీరు, నీడ సదుపాయం, మజ్జిగ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు, విశ్రాంతి కేంద్రాలు వంటి వసతులు తప్పనిసరిగా కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో వైద్య సిబ్బందితో పర్యవేక్షణ నిర్వహించాలని కోరారు.2005లో గ్రామీణ పేదల జీవనోపాధి కోసం కమ్యూనిస్టు పార్టీల దీర్ఘకాల పోరాటాల ఫలితంగానే ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టం దేశంలో మొదటిసారిగా "పని చేసే హక్కు"ను చట్టబద్ధ హక్కుగా గుర్తించిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి కనీసం 100 రోజుల ఉపాధి కల్పించడం ద్వారా కోట్లాది కుటుంబాలకు ఈ పథకం ఆర్థిక భరోసా కల్పించిందన్నారు. ముఖ్యంగా రైతు కూలీలు, భూమిలేని పేదలు, చిన్న రైతులు, వలస కూలీలు, మహిళలకు ఈ పథకం జీవనాధారంగా మారిందని తెలిపారు.అయితే ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం, పనిదినాలను పరిమితం చేయడం, కూలి చెల్లింపుల్లో నెలల తరబడి జాప్యం చేయడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఆధార్ ఆధారిత చెల్లింపులు, మొబైల్ యాప్ ద్వారా హాజరు నమోదు వంటి విధానాలు గ్రామీణ ప్రాంతాల్లో తీవ్రమైన సాంకేతిక సమస్యలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. నెట్‌వర్క్ సమస్యలు, బయోమెట్రిక్ లోపాల కారణంగా పని చేసిన కూలీల హాజరు నమోదు కాకపోవడం వల్ల వేతనాలు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పని చేసిన తరువాత 15 రోజుల్లోగా కూలి చెల్లించాల్సిన చట్టపరమైన నిబంధన ఉన్నప్పటికీ అనేక ప్రాంతాల్లో వారాలు, నెలల తరబడి డబ్బులు జమ కావడం లేదని చెప్పారు. ఉపాధి హామీ పథకం బలహీనపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సంక్షోభం, ఉపాధి కొరత, అకాల వర్షాలు, కరవు పరిస్థితుల మధ్య ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత 100 రోజుల ఉపాధిని కనీసం 200 రోజులకు పెంచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు సవరించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పనుల ఎంపికలో గ్రామసభలకు అధికారం ఇవ్వాలని, అవినీతి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. అంతేకాకుండా ఉపాధి హామీ పనులను కేవలం గుంతలు తవ్వే కార్యక్రమాలకే పరిమితం చేయకుండా చెరువుల పునరుద్ధరణ, భూసార పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, గ్రామీణ రహదారులు, పశుగ్రాస అభివృద్ధి, వ్యవసాయ అనుబంధ పనులకు అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో గ్రామీణాభివృద్ధికి తోడ్పాటుతో పాటు శాశ్వత ఆస్తుల సృష్టి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. "ఉపాధి హామీ పథకం కేవలం సంక్షేమ పథకం కాదు.. ఇది గ్రామీణ పేదల జీవించే హక్కును కాపాడే చట్టం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, ఏరియా కార్యవర్గ సభ్యులు పేరయ్య, షాహిదా, మండల నాయకులు శ్రీనివాసులు, చంద్ర, విష్ణు, నరసింహులు,బాలమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంఘాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కర్నూలు మాజీ శాసనసభ్యులు యం ఏ గఫూర్



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** నగరంలోని స్థానిక వీకర్ సెక్షన్ కాలనీ సెంటర్లో ప్రజా సంఘాల భవన్(సిఐటియు, డివైఎఫ్ఐ, ఐద్వా, కెవిపిఎస్) నిర్మాణానికి సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు ఎం.ఏ గఫూర్ పునాది రాయి వేసి శంకుస్థాపన చేశారు. మొదట ముఖ్యఅతిథి, సిపిఎం పార్టీ నాయకత్వం మరియు భవన నిర్మాణ కమిటీ సభ్యులు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమానికి భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ ఎన్ అలివేలు అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం.ఏ గఫూర్ మాజీశాసనసభ్యులు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, నగర కార్యదర్శి రాముడు మాట్లాడుతూ ఎక్కువమంది పేదలు కార్మికులు నివసించే ప్రాంతంలో ప్రజా సంఘాల భవన నిర్మాణం చేయడం అభినందనీయమని తెలిపారు. సుందరయ్య స్మారక చిహ్నం అయినా మే 19వ తేదీ ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు దీన్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సుందరయ్య స్వాతంత్రం కోసం పోరాటం చేసిన యోధుడు, స్వాతంత్రం వచ్చాక ఆ ఫలాలు కార్మికులు కర్షకులు కష్టజీవులకు అందాలనీ నిరంతరం కృషిచేసిన యోధుడు అని తెలిపారు. ముఖ్యంగా స్వాతంత్రం కోసం పోరాటం చేసిన ఎక్కువమంది కమ్యూనిస్టులు 1947 ఆగస్టు 15వ తేదీ జైల్లో ఉన్నారని తెలిపారు. తెలంగాణలో నిరంకుశమైన నిజాం పాలనకి వ్యతిరేకంగా పోరాడి లక్షల ఎకరాల పొలాన్ని పేదలకు అందించడం కోసం తుపాకి ఎక్కు పెట్టి ఆ పోరాటానికి నాయకత్వం వహించిన వ్యక్తి అని తెలిపారు.
జీవితం మొత్తాన్ని ప్రజా సేవకి అంకితం చేయడం, కష్ట జీవుల యొక్క హక్కుల కోసం పోరాటం చేయడం, భారతదేశంలో కష్టజీవులకు అండగా ఉండాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నిర్మాణానికి కృషి చేసిన వ్యక్తి అని తెలిపారు. సుందరయ్య జీవితంలో ముఖ్యమైన పాత్ర సేవ చేయటం కాబట్టి ప్రజాసంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టాలను తొలగించడానికి కృషి చేయాలని అలాగే సేవా కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, నగర అధ్యక్షులు నగేష్, ప్రజాశక్తి మేనేజర్ నరసింహ, ఎడిషన్ ఇంచార్జ్ చంద్రయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి అరుణ సీనియర్ జర్నలిస్ట్ గోరంట్లప్ప, శాఖ కార్యదర్శి రెహమాన్, మద్దిలేటి, సీనియర్ నాయకులు జమ్మన్న, లక్ష్మీనారాయణ, పార్టీ సభ్యులు జానీ, శేఖర్, వలి, అనసూయ, లత, మమత, సరస్వతి, జయలక్ష్మి, షబానా, జయలక్ష్మి, రాము, జగదీష్ గౌడ్, నవీన్, సుందరయ్య స్ఫూర్తి కేంద్ర నాయకులు జల్లి రంగస్వామి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బాలికల విద్యాభివృద్ధే సమాజ ప్రగతికి పునాది

### చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యలో ఆపొద్దు కష్టపడి ఉన్నత లక్ష్యాలను సాధించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** బాలికల విద్యాభివృద్ధే సమాజ ప్రగతికి పునాది అని చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యలో ఆపేయకూడదని కష్టపడి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ఏ.సిరిపేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో బేటీ బచావో బేటీ పడావో పథకంలో భాగంగా 2024-25 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి లో టాపర్లు గా వచ్చిన 12 మంది పేద వర్గాలకు చెందిన బాలికలకు ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు ఎదురైనా చదువును మధ్యలో ఆపేయకుండా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే క్రమశిక్షణ, కఠోర శ్రమ మరియు ఆత్మవిశ్వాసం అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో డిజిటల్ విద్య ఎంతో ముఖ్యమైందని, విద్యార్థులు ల్యాప్‌టాప్‌లను సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను మరింత మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల బాలికలు కూడా ఉన్నత విద్యలో రాణించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. "బేటీ బచావో బేటీ పడావో" పథకం ద్వారా బాలికల విద్య, భద్రత, సాధికారతకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి బాలిక తన ప్రతిభను నిరూపించుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోందని, తల్లిదండ్రులు కూడా బాలికల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి కె. విజయ , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అసలేమిటీ 'కాక్రోచ్ జనతా పార్టీ'?... సోషల్ మీడియాను షేక్ చేస్తోంది!

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చేసిన ఓ వ్యాఖ్య.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ కొత్త రాజకీయ ఉద్యమానికి దారితీసింది. 'మై భీ కాక్రోచ్' (నేను కూడా బొద్దింకనే) అనే నినాదంతో 'కాక్రోచ్ జనతా పార్టీ' (జజీపీ) ఆన్‌లైన్‌లో సంచలనం సృష్టిస్తోంది. యువత ఎదుర్కొంటున్న సమస్యలను వ్యంగ్యంగా, హాస్యంగా ప్రస్తావిస్తూ ఈ పార్టీ లక్షలాది మందిని ఆకర్షిస్తోంది.

అసలేం జరిగింది?

మే 15న ఓ కేసు విచారణ సందర్భంగా సీజేఐ సూర్య కాంత్, ఉపాధి లేని యువతను ఉద్దేశించి "కాక్రోచెస్ (బొద్దింకలు)" లాగా ఉన్నారంటూ వ్యాఖ్యానించారని మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే, ఆ మరుసటి రోజే ఆయన స్పందిస్తూ, తన వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేశారని, దేశ యువతను కాకుండా నకిలీ డిగ్రీలతో న్యాయవృత్తిలోకి వచ్చేవారిని ఉద్దేశించి అన్నానని స్పష్టత ఇచ్చారు. యువతను "వికసిత భారతానికి స్తంభాలు" అని ప్రశంసించారు.

పుట్టుకొచ్చిన కొత్త పార్టీ

ఈ నేపథ్యంలోనే బోస్టన్ యూనివర్సిటీలో చదువుతున్న అభిజీత్ దీప్కే అనే విద్యార్థి 'కాక్రోచ్ జనతా పార్టీ'ని ప్రారంభించాడు. 'సెక్యులర్, సోషలిస్ట్, డెమోక్రటిక్, లేజీ' అనేది పార్టీ నినాదం. నిరుద్యోగిగా, సోమరిగా, నిత్యం ఆన్‌లైన్‌లో ఉండేవారు ఈ పార్టీలో సభ్యులుగా చేరవచ్చని వ్యంగ్యంగా ప్రకటించారు. ప్రారంభమైన 48 గంటల్లోనే ఈ పార్టీకి సంబంధించిన వెబ్‌సైట్, గీతం కూడా విడుదలయ్యాయి. ఎక్స్‌లో 40,000, ఇన్‌స్టాగ్రామ్‌లో 5.5 లక్షల మంది ఫాలోవర్లతో దూసుకెళుతోంది. దాదాపు లక్ష మందికి పైగా ఆన్‌లైన్‌లో సభ్యులుగా చేరారు. నీట్ పేపర్ లీక్ వంటి అంశాలపై స్పందిస్తూ విద్యాశాఖ మంత్రి రాజీనామాకు డిమాండ్ చేయడం, సీబీఎస్ఈ రీచెక్కింగ్ ఫీజులు రద్దు చేయాలని కోరడం వంటి చర్యలతో ఇది కేవలం మీమ్ కాదని, యువత గొంతుకగా మారుతోందని స్పష్టమవుతోంది. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు మహువా మొయిత్రా, కీర్తి ఆజాద్ వంటి ప్రముఖులు కూడా ఈ పార్టీలో చేరడం విశేషం.

మహువాను "ప్రజాస్వామ్య ఫైటర్"గా పార్టీ స్వాగతించింది. భారత యువత చాలా అవగాహనతో ఉన్నారని, తమ అసంతృప్తిని ప్రజాస్వామ్య పద్ధతిలోనే తెలియజేస్తారని వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నాడు.

# గత వైసీపీ పాలనలో ఎస్సీలపై దౌర్జన్యాలు అత్యంత బాధాకరం





### ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి
### సామాజిక న్యాయం పేరుతో ప్రజలను మభ్యపెట్టారు
### అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**నందిపత్రిక -ప్యాపిలి** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ వర్గాలపై చోటుచేసుకున్న దౌర్జన్యాలు, అన్యాయాలు వివక్షాత్మక ఘటనలను మాజీ కేంద్ర మంత్రివర్యులు, డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మంగళవారం డోన్ పట్టణంలోని చిగురుమాన్‌పేట నందు నిర్వహించిన ఒక ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ సమాజానికి తక్షణమే న్యాయం చేయాలని, బాధితులకు పూర్తి స్థాయిలో రక్షణ, భరోసా కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే గత వైఎస్సార్సీపీ పాలనలో సామాజిక న్యాయం పేరుతో ప్రజలను మభ్యపెట్టారని విమర్శించారు. వాస్తవానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఇతర బలహీన వర్గాల హక్కులను కాలరాసే విధంగా గత ప్రభుత్వం పాలన సాగించిందని ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో ఎస్సీలపై దాడులు, బెదిరింపులు, భూకబ్జాలు, తప్పుడు కేసులు నమోదు చేయడం వంటి ఘటనలు విపరీతంగా పెరిగినా, అప్పటి ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. అనేక ప్రాంతాల్లో ఎస్సీ యువతపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, బాధిత కుటుంబాలు న్యాయం కోసం తిరిగినా సరైన స్పందన లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

"సామాజిక న్యాయం అంటే కేవలం మాటల్లో చెప్పడం కాదు... ప్రతి బలహీన వర్గానికి రక్షణ, విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పించడమన్నారు.ఎస్సీల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన సబ్-ప్లాన్ నిధులను గత పాలకులు పక్కదారి పట్టించారని, సంక్షేమ కార్యక్రమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్లే ఎస్సీ వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని ఆరోపించారు.డోన్ నియోజకవర్గంలో ఎస్సీ కాలనీల సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాలనీల్లో రహదారులు, తాగునీరు, విద్యా సదుపాయాల మెరుగుదలతో పాటు, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం పారదర్శక పాలనతో పాటు బలహీన వర్గాల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని కోట్ల పేర్కొన్నారు. ఇకపై ఎస్సీలపై ఎలాంటి అన్యాయం జరిగినా సహించేది లేదని, అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం సమాజాన్ని విభజించే కుట్రలను తిప్పికొట్టాలని,


అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తన ప్రజాసేవ కొనసాగుతుందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో స్థానిక కూటమి నాయకులు, ఎస్సీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# 'జలధార - జలహారతి పనుల ప్రభావ అంచనాకు ప్రత్యేక చర్యలు



### భూగర్భ జల మట్టాల పరిశీలనకు
### అబ్జర్వేషన్ వెల్స్ ఏర్పాటు
### క్షేత్రస్థాయి సిబ్బందికి పీజోమీటర్ల వద్ద
### ప్రాయోగిక శిక్షణ

**నంద్యాల బ్యూరో, మే 19(నంది పత్రిక):-** నంద్యాల జిల్లాలో '100 డేస్ జలధార' మరియు 'జలహారతి' కార్యక్రమాల కింద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల ప్రభావాన్ని శాస్త్రీయంగా అంచనా వేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందని భూగర్భ జల శాఖ డిడి హెచ్ఎం రఘురాం తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన పీజోమీటర్ల వద్ద క్షేత్రస్థాయి సిబ్బందికి భూగర్భ జల మట్టాలను కొలిచే విధానాలపై ప్రాయోగిక అవగాహన కల్పించారు. డ్వామా పీడీ సూర్యనారాయణ, భూగర్భ జల శాఖ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జలధార - జలహారతి కార్యక్రమాల ద్వారా భూగర్భ జల మట్టాల్లో వచ్చిన మార్పులను సమగ్రంగా అధ్యయనం చేయడానికి పనులు జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా 'అబ్జర్వేషన్ వెల్స్' ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సాధారణంగా భూగర్భ జలాల శాఖ జిల్లా వ్యాప్తంగా ఉన్న 109 పీజోమీటర్ల ద్వారా మాత్రమే నీటి మట్టాలను నమోదు చేస్తోందన్నారు. అయితే ఈ పీజోమీటర్లు అన్ని పనుల ప్రాంతాలకు అందుబాటులో లేకపోవడంతో, జలధార - జలహారతి పనులు చేపట్టిన ప్రాంతాల వద్ద ప్రత్యేక అబ్జర్వేషన్ వెల్స్ ఏర్పాటు చేసి, అక్కడి భూగర్భ జల స్థాయిలను క్రమం తప్పకుండా పరిశీలించి నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ ప్రక్రియ ద్వారా చేపట్టిన




పనుల ఫలితాలు, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుదల, భూగర్భ జలాల పునరుద్ధరణ వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అబ్జర్వేషన్ వెల్స్ ఏర్పాటు విధానం, వాటర్ లెవెల్స్ కొలిచే పద్ధతులు, డేటా నమోదు విధానం తదితర అంశాలపై డ్వామా క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు ఆత్మకూరు, నంద్యాల డివిజన్ల సిబ్బందికి పీజోమీటర్ వద్ద ప్రాయోగిక శిక్షణ నిర్వహించారు. శిక్షణ ద్వారా ఫీల్డ్ స్థాయిలో ఖచ్చితమైన కొలతలు నమోదు చేసే సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యమని భూగర్భ జల శాఖ డిడి తెలిపారు.

# రీసర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వివాదరహితంగా పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### "రీసర్వే రివైజ్డ్ ఎస్ఓపి మరియు రీసర్వే ఆన్‌లైన్ మాడ్యూల్స్" పై ఒక్కరోజు ప్రత్యేక వర్క్‌షాప్

**కడప, బ్యూరో చీఫ్ మే 19 నంది పత్రిక** ప్రతి భూమికి స్పష్టమైన హక్కులు కల్పించేలా.. భూ రీసర్వే కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, వివాదరహితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సభాభవన్‌లో జిల్లాలోని తహశీల్దార్లు, సర్వేయర్లు, మండల సర్వేయర్లు, డిప్యూటీ తహశీల్దార్లు, విఆర్వోలు, సంబంధిత రెవెన్యూ అధికారులతో "రీసర్వే రివైజ్డ్ ఞూూ మరియు రీసర్వే ఆన్‌లైన్ మాడ్యూల్స్" పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్, కడప మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎస్. భావన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమంలో.. భూ రికార్డుల శుద్ధి, గ్రామ సరిహద్దుల నిర్ధారణ, ప్రభుత్వ భూముల రక్షణ, గ్రౌండ్ ట్రూతింగ్, ల్యాండ్ పార్సెల్ మ్యాపింగ్, వివాదాల పరిష్కారం వంటి ప్రతి దశలో అధికారులు ఎస్ఓపి ప్రకారం కచ్చితంగా పనిచేయాలని సూచించారు.రీసర్వే ప్రారంభానికి ముందు గ్రామ సభలు నిర్వహించి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, షెడ్యూల్, విధానాలు, ప్రయోజనాలు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో రైతులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి సమాచారం నిరంతరం అందించాలని సూచించారు.వెబ్‌ల్యాండ్, ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ, రెవెన్యూ రికార్డులను సమన్వయం చేసి వ్యత్యాసాలను వెంటనే సరిచేయాలని తెలిపారు. వారసత్వ మార్పులు, జీరో ఎక్స్‌టెంట్ ఖాతాలు, యాజమాన్యం లేని భూములు, ప్రభుత్వ భూములు, అసైన్‌మెంట్ భూముల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించాలని చెప్పారు.గ్రౌండ్ ట్రూతింగ్ సమయంలో రైతుల సమక్షంలోనే భూముల హద్దులు గుర్తించి ూ=×, +చీూ రోవర్ టెక్నాలజీ ద్వారా జియోకోడ్ డేటా సేకరించాలని ఆదేశించారు. భూమి యజమానుల హాజరు, జు-ఖజ ప్రక్రియలు తప్పనిసరిగా నిర్వహించాలని పేర్కొన్నారు.ప్రభుత్వ భూముల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ఆక్రమణలకు అవకాశం లేకుండా స్పష్టమైన సరిహద్దులు ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయ, నివాస, ప్రభుత్వ, గ్రామకంఠం భూములను వేర్వేరుగా గుర్తించి సరైన ల్యాండ్ పార్సెల్స్‌గా నమోదు చేయాలని సూచించారు.ల్యాండ్ పార్సెల్ కేటాయింపులో పొరపాట్లు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఒక ల్యాండ్ పార్సెల్‌కు ఒకే ల్యాండ్ నేచర్, ఒకే ల్యాండ్ క్లాసిఫికేషన్ ఉండేలా నమోదు చేయాలని స్పష్టం చేశారు. డమ్మీ ల్యాండ్ పార్సెల్స్ సృష్టించరాదని హెచ్చరించారు.రీసర్వే ఆన్‌లైన్ మాడ్యూల్స్ వినియోగంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వెబ్‌ల్యాండ్ డేటా పోర్టింగ్ నుంచి డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ ఆమోదం వరకు ప్రతి దశను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. భూవివాదాలు తలెత్తిన సందర్భాల్లో చట్టపరమైన విధానాల ప్రకారం విచారణలు నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అప్పీలు వచ్చినట్లయితే నిర్ణీత గడువులో విచారణ పూర్తి చేసి ఉత్తర్వులు ఇవ్వాలని సూచించారు. ప్రతి భూమికి స్పష్టమైన హక్కులు కల్పించేలా అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు. జేసీ డా. నిధీ మీనా మాట్లాడుతూ... ప్రతి దశలో నాణ్యత తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలని, ఫీల్డ్ స్థాయిలో అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని తెలిపారు. రీసర్వే పూర్తయ్యాక శాశ్వత డిజిటల్ భూ రికార్డులు రూపొందించబడతాయని, ప్రతి భూమికి ప్రత్యేక యూనిక్ ల్యాండ్ పార్సెల్ ఐడి కేటాయించబడుతుందని చెప్పారు. రీసర్వే ద్వారా భూ వివాదాలు తగ్గడంతో పాటు రైతులకు స్పష్టమైన యాజమాన్య హక్కులు, పారదర్శక రికార్డులు, భవిష్యత్ లావాదేవీల్లో సౌలభ్యం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మురళి, శిరీష, చంద్ర మోహన్, చిన్నయ్య, ఇతర ఎస్డీసీలు, లాండ్స్ సర్వే ఎడి వేణుగోపాల్ రెడ్డి, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



# పొదుపును పాటించండి



ప్రస్తుతం ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా భారతదేశం కూడా భవిష్యత్తులో గడ్డుకాలని ఎదుర్కొనబోవు సంఘటనలు ఏర్పడవచ్చునన్న ముందస్తు ఆలోచనలతో దేశ ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందరూ పొదుపును పాటించాలని పిలుపునివ్వడానికి ప్రముఖ చిత్రకారుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య వ్యవహారిక కార్యదర్శివిజయ్ ఓ వ్యంగ చిత్రాన్ని చిత్రించారు కొందరు పొదుపును పాటించడానికి యదార్థాలు చేయడం బాధాకరమని విలాసవంతమైన జీవితాన్ని తగ్గించి అవసరమన్న మేరకే ఖర్చులు పెట్రోలు డీజిల్ సాధ్యమైనంత వరకు తగ్గించుకొని జీవించడమే నిజమైన పొదుపు అనబడుతుందని, చిత్రకారుడు విజయ్ ఈ సందర్భంగా తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు

# 578 ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి

### పెండింగ్ సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలి
### ప్రజా సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యే వరకు
### ఫాలోఅప్ కొనసాగించాలి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ



**నంద్యాల బ్యూరో, మే 19(నంది పత్రిక):-** ఆళ్లగడ్డ పట్టణంలో ఈ నెల 15వ తేదీన "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమం కింద నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో ఫిర్యాదుల పరిష్కార ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొత్తం 31 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 578 ఫిర్యాదులు అందగా, వాటి పరిష్కారానికి 93 మంది అధికారులను నియమించినట్లు తెలిపారు. ఇప్పటివరకు కేవలం 34 దరఖాస్తులు మాత్రమే పరిష్కారమైన నేపథ్యంలో, మిగిలిన 544 ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పెన్షన్‌లకు సంబంధించినవి 181, రెవెన్యూ శాఖకు 106, సర్వే విభాగానికి 93, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు 66, పంచాయతీరాజ్‌కు 30, పోలీస్ శాఖకు 10, వ్యవసాయ శాఖకు 10, ఆర్‌డబ్ల్యూఎస్‌కు 9, జలవనరుల శాఖకు 9, హౌసింగ్‌కు 7, స్కూల్ ఎడ్యుకేషన్‌కు 7 తదితర శాఖలకు సంబంధించి మొత్తం 578 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఫిర్యాదును అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి, పిటిషనర్లను స్వయంగా కలుసుకుని సమస్యల మూలాలను తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన తర్వాత మాత్రమే దరఖాస్తులను క్లోజ్ చేయాలని, పరిష్కార నివేదికలు స్పష్టంగా మరియు పూర్తి వివరాలతో నమోదు చేయాలని సూచించారు. పెన్షన్‌ల విషయంలో అర్హత, అనర్హత అంశాలను స్పష్టంగా దరఖాస్తుదారులకు తెలియజేయాలని చెప్పారు. రెవెన్యూ, సర్వే శాఖలకు సంబంధించిన వివాదాల్లో ఇరు వర్గాల వారిని నోటీసులు ఇచ్చి పిలిపించి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల పరిధిలో సీసీ రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాల పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి తక్షణం అనుమతుల కోసం పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, కేవలం స్పందించి వదిలేయకుండా పూర్తిస్థాయిలో పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్డీఓ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం సమీక్షలు నిర్వహిస్తూ శాఖల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. రెవెన్యూ, సర్వే, పెన్షన్‌లకు సంబంధించిన సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. జలవనరుల శాఖ పరిధిలోని ట్యాంకుల వద్ద ఆక్రమణల తొలగింపు బాధ్యతను పూర్తిగా రెవెన్యూ శాఖపై మోపడం సరికాదని, భూసరిహద్దులను గుర్తించడం రెవెన్యూ శాఖ బాధ్యత కాగా, ఆక్రమణలను తొలగించడం మరియు భూమిని స్వాధీనం చేసుకోవడం జలవనరుల శాఖ పరిధిలోకే వస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే నాలుగు వారాల పాటు ప్రతి వారం వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా సమీక్షలు కొనసాగిస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఇకపై శాఖల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతి అధికారి పనితీరును వ్యక్తిగతంగా పరిశీలిస్తానని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి.. ఎంఈఓ



**చాగలమర్రి మే 19 నంది పత్రిక** బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి న్యాయమతుల్లా అన్నారు. మంగళవారం ఆయన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, సాంకేతిక పరిజ్ఞానం పొందేందుకు పరిశోధన గదులను కూడా ఏర్పాటుచేసి టెక్నికల్ గా వారికి విద్యాభ్యాసం నేర్పించడం జరుగుతుందన్నారు. సమ దుస్తులతో పాటు, బూట్లు టై, పాఠ్యపుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసే ప్రతి పథకంలో భాగస్వాములై పిల్లల భవిష్యత్తుకు సహకరించాలని కోరారు. నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహారం, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, క్రీడాస్థలం ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదటి తరగతిలో గవర్నమెంట్ పాఠశాలలో 290 మంది, ఎయిడెడ్ పాఠశాలల్లో 11 మంది, ప్రైవేట్ పాఠశాలల్లో 323 మంది, మొత్తం 624 మందిని ఇప్పటివరకు అడ్మిషన్లకు నమోదు చేసుకున్నామన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత విద్య అభ్యసించేందుకు పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు విద్యార్థినిలకు ప్రత్యేకమైన చొరవ తీసుకుని పాస్ కానీ సబ్జెక్టుల పైన వారికి ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులు కానీ ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాలకు పంపించి కోల్పోయిన సబ్జెక్టులను ఉత్తీర్ణులు అగునట్లుగా సహకరించాలని తల్లిదండ్రులను కోరారు.

# ఆన్లైన్ ఔషధ విక్రయాలపై పోరాటం చేస్తాం..

### నేడు మెడికల్ షాపులు బంద్..
### కదం తొక్కిన మందుల షాపుల యజమానులు



**చాగలమర్రి మే 19నంది పత్రిక** ఆన్లైన్ ఔషధ విగ్రహాలపై తాము పోరాటం చేస్తున్నామని అఖిలభారత కెమిస్ట్ లు, డ్రగ్గిస్టుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాప్ యజమానులు బందు పాటిస్తున్న సందర్భంగా తమరికి విన్నపమును తెలియజేస్తూ మెమోరండం తాసిల్దార్ కు మంగళవారం ఇచ్చారు. ఈ సందర్భంగా మెడికల్ షాపు యజమానులు నాగేంద్ర కుమార్, శివ, మురళీకృష్ణ, సురేంద్ర, మహబూబ్ హుస్సేన్ రఘురాం వెంకటరమణ లు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలన్నారు. ఆన్లైన్లో నకిలీ ప్రమాదకర మందులు సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారని ఆన్లైన్ సేవలను రద్దు చేయాలన్నారు. శాంతియుతంగా జరిగే బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో అపోలో ఫార్మసీ, మెడ్ ప్లస్, తదితర మందుల షాపు యజమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యం

### ఆర్డీఓ కె.పి. నరసింహులు



**నందిపత్రిక –డోన్** ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపడ్డాయని, తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రభుత్వ బడులలోనే చేర్పించాలని నంద్యాల జిల్లా ఢోన్ డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.పి. నరసింహులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గోసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆయన ఐసీడీఎస్ సీడీపీఓ షంషాద్ బేగంతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో 'బడిబాట' (ప్రవేశాల) కార్యక్రమం తీరును వారు పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ఒకటో తరగతి అర్హత గల పిల్లల తల్లిదండ్రులను కలిసి, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న నాణ్యమైన విద్య, వసతుల గురించి వివరించారు. అధికారుల కౌన్సిలింగ్ అనంతరం పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం. ఉమాదేవి, పి.ఎస్. హెచ్.ఎం. షుక్రుద్దీన్, ఉపాధ్యాయులు జానకిరాముడు, సుందరరామయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణ కుమారి, అంగన్‌వాడీ సిబ్బంది పుష్పలత, మంగమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన జేసీ సూరజ్ ధనుంజయ్



**నంద్యాల రూరల్ మే,19(నంది పత్రిక):–** నంద్యాల కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం అధికారికంగా నూతన పదవీ బాధ్యతలను జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారుల సమక్షంలో బాధ్యతలు చేపట్టిన ఆయనకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానం, శాఖల వారీ పరిపాలనా అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు పారదర్శక, సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను సూచించారు.

# గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం

### - తహసిల్దార్ ఉమారాణి



**కొత్తపల్లి - నంది పత్రిక:** గిరిజనులకు ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి చేస్తానని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. మంగళవారం మండలంలోని శివపురం గూడెం నందు గిరిజనులకు జన్ భాగీదారి కార్యక్రమంలో భాంగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన గూడెంలో ఉండే సమస్యలను గిరిజనులు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. గిరిజనులను సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు అవసరమైన వనరులను వారికి కల్పిస్తామన్నారు. గ్రామసభలో ఆధార్ కార్డు వినియోగం, రేషన్ కార్డు అవసరం, పీఎం కిసాన్ ద్వారా రైతులకు ఉపయోగం, అటవీహక్కుల చట్టాలను ఏలా ఉపయోగించుకోవాలి, వ్యవసాయం వంటి వాటిపై అవగాహన కల్పించారు. అదేవిధంగా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుందని తల్లిదండ్రులు వారి పిల్లలను మంచి చదువులు చదివించాలని తెలిపారు. అనంతరం ఆశ్రమ పాఠశాల నందు గిరిజనులతో కలసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజ్మతున్నీసా, సచివాలయ సిబ్బంది, గిరిజనులు పాల్గొన్నారు.



# హెచ్ ఐవి వ్యాక్సిన్ ద్వారానే క్యాన్సర్ నివారణ,

**మంత్రాలయం న్యూస్:–** హెచ్పివి వ్యాక్సిన్ ద్వారానే క్యాన్సర్ నివారించవచ్చనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని హెచ్పివి వ్యాక్సిన్ జిల్లా ఇమ్మనేషన్ అధికారిణి డాక్టర్ పి. ఉమ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కలుదేవకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ నివారణకు 14 ఏళ్ల లోపు చిన్నారులకు అందరికీ హెచ్పివి వ్యాక్సిన్ వేయాలని, సూచించారు. జూన్ 28 వ తేదీ 5 లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇచ్చిన టార్గెట్ లను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి ఒక్కటి రికార్డు పూర్వకంగా చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల గోవిందమ్మ డాక్టర్ భావన డాక్టర్ సురేఖ డాక్టర్ వసంత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల మెరిట్ విద్యార్థికి బీసి రాజారెడ్డి నగదు ప్రోత్సహం

**నియోజకవర్గ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన ఇల్లూరు కొత్తపేట జెడ్పి హైస్కూల్ విద్యార్థి సాయి చేతన్ (590) కు రూ.50 వేల నగదు బహుమతి అందజేసిన బిసి రాజారెడ్డి**

**మిగతా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు సాధించిన 56 మంది విద్యార్థులకు రూ.5000 చొప్పున నగదు పురస్కారాలు అందించిన బిసి రాజారెడ్డి**



**బనగానపల్లె మే 19నందిపత్రిక** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యశించి పదిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నగదు బహుమతి ఇవ్వడం ఆనవాయితీగా వస్తున్నది. అందులో భాగంగా ఈ ఏడాది మెరిట్ సాధించిన ఇల్లూరి కొత్తపేట విద్యార్థికి రూ. 50000 నగదు బహుమతి అందజేశారు.బనగానపల్లె పట్టణం కరీంబాగ్ లోని ఎం ఎస్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బనగానపల్లె నియోజవర్గంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బిసి రాజారెడ్డి సొంత నిధులతో ప్రతిభా నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేటలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యనభ్యసిస్తున్న యెగిలిశెట్టి సాయి చేతన్ అనే విద్యార్థి పదో తరగతి ఫలితాల్లో 600 గాను 590 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలువగా ఆ విద్యార్థికి రూ.50 వేల నగదు, మెమెంటో అందజేసి సత్కరించారు. అలాగే నియోజక వర్గంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలలతో పాటు మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ తదితర ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు సాధించిన 56 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున నగదు, మెమెంటో అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు నా తల్లిదండ్రులు కీ. శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం 2021-2022 నుంచి ప్రతిభా నగదు పురస్కారాలు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. 2025-2026 ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు సొంత నిధులు రూ.3.30 లక్షల నగదు అందజేశామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల్లో సరైన విద్యను బోధించరనే అపోహను విడనాడాలన్నారు. 50 ఏళ్ల కిందట కనీస వసతులు లేని కాలంలో కిరోసిన్ బుడ్డి వెలుగులో చదువుకొని ఎంతోమంది ఐఏఎస్, ఐపిఎస్ లాంటి కొలువులు సాధించారని, మరికొందరు శాస్త్రవేత్తలుగా ఎదిగారని గుర్తు చేశారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. ఏకాగ్రతతో చదివితే పరీక్షల్లో మంచి మార్కులు సాధించవచ్చన్నారు. నేటి కంప్యూటర్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం పేరుతో పిల్లలు, పెద్దలు సెల్ ఫోన్ లకు బానిసలుగా మారడం బాధాకరమన్నారు. పిల్లలు క్రమశిక్షణతో మెలుగుతూ పెద్దలు, ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా ఉన్నప్పుడే వారు చదువులో రాణిస్తారన్నారు. విద్యార్థులు భట్టి చదువులకు స్వస్తి పలకాలన్నారు. వారిలోని ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని దానిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు పొంగిపోకుండా ఇంటర్మీడియట్, డిగ్రీ, తదితర ఉన్నత విద్యా కోర్సుల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటిదని ఆ సమయంలో తప్పటడుగులు వేయకుండా మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని వారి కోసం భవిష్యత్తుపై కలలు కంటుంటారని, కన్నవారి కలలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలపైనే ఉంటుందన్నారు. ప్రముఖ మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు ఇనయతుల్లా మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే ఉన్నత విద్యల్లో రాణిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు బిసి రాజారెడ్డి చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. గ్రామీణ పేద విద్యార్థులకు సరైన ప్రోత్సాహం లేకపోవడం వల్ల వెనుకబడి పోతున్నారన్నారు. పిల్లలు జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎన్నటికీ విస్మరించరాదన్నారు.

జీవితంలో ఎంతో ఉన్నత స్థానంలో ఉన్న తల్లిదండ్రులను గౌరవిస్తూ వృద్ధాప్యంలో వారి బాగోగులు చూడాల్సిన బాధ్యత అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ఐఎన్ పక్కిరారెడ్డి, మధుసూదన్ రెడ్డి, తెలుగుదేశం యువ నాయకుడు అల్తాఫ్ హుస్సేన్, ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ అధినేత మహబూబ్ బాషా, మోటివేషన్ స్పీకర్ మహబూబ్ సుభాని, ఆర్యవైశ్య ప్రముఖుడు భరతుడు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులే లక్ష్యంగా సైబర్ నేరాలు

**స్వీయ నియంత్రణ ఉండాలని పలు సూచనలు**

**రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో 'సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు'**

**ముఖ్య అతిథిగా హాజరైన సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి**



**నంద్యాల క్రైం, మే19(నంది పత్రిక):–** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆంధ్రప్రదేశ్, నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10:00 గంటలకు "సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు"ఘనంగా నిర్వహించబడింది. విశ్రాంతి ఉద్యోగులు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండడమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు నంద్యాల జిల్లా సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీఐ తమ అమూల్యమైన సలహాలను సందేశాలను సైబర్ క్రైమ్ గురించి మాట్లాడడం జరిగినది. ఈ సైబర్ క్రైమ్ గురించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ ,ఇంటర్నెట్ లేదా మొబైల్ ఫోన్లో ద్వారా వ్యక్తుల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం ఆర్థికంగా మోసం చేయడము లేదా భద్రతకు ముప్పు కలిగించే చట్టవిరుద్ధమైన కార్యకలాపలపై నిఘా ఉంచి వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం చేయడం ఈ సమాజానికి నష్టం కలిగిస్తాయి. మరి ముఖ్యంగా బ్యాంక్ అధికారులు లేదా పోలీసుల పేరుతో ఫోన్ చేసి ఓటిపి చెప్పాలని భయపెట్టి డబ్బులు కాజేయడం బ్యాంకు లేదా ఇతర ప్రసిద్ధ సంస్థల పేరిట నకిలీ మెసేజ్లు లింకులు పంపి వినియోగదారుల పేర్లు పాస్వర్డ్లు క్రెడిట్ కార్డుల వివరాలు దొంగిలించడం సైబర్ వేధింపులు సోషల్ మీడియా ద్వారా వ్యక్తులను ముఖ్యంగా మహిళలను భయభ్రాంతులకు గురిచేసి వేధించడం ఒక సంస్థ లేక వ్యక్తి అనుమతి లేకుండా వారి కంప్యూటర్ సిస్టమును హాక్ చేసి రహస్య సమాచారాన్ని దొంగిలించడం పై వాటి ద్వారా పదవి విరమణ చేసిన ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసి వారి నుండి ఆర్థిక దోపిడీ చేయడము సైబర్ నేరగాలకు పరిపాటైనది. కావున విశ్రాంతి ఉద్యోగులు ఇప్పుడు చెప్పిన విషయాలను అవగాహన చేసుకుని మీ యొక్క సెల్ ఫోన్లను ఎటువంటి పరిస్థితుల్లో అజాగ్రత్తగా వాడకుండా సరైన పద్ధతిలో వాడుకోవడం నేర్చుకుంటేనే మీ యొక్క బ్యాంకు ఖాతాల నుండి ఆర్థికంగా దెబ్బతినకుండా ఉండడానికి సహాయపడుతుందని, అందరికీ తమ అమూల్యమైన సందేశాన్ని ఇవ్వడం జరిగినది . ఈ సైబర్ క్రైమ్ సమావేశము నందు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆంధ్ర ప్రదేశ్ నంద్యాల జిల్లా శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల లింగస్వామి తనదైన శైలిలో మాట్లాడుతూ ప్రస్తుతము సైబర్ క్రైమ్ అనేటువంటి వ్యవస్థీకృత నేరాలతో సైబర్ నేరగాళు ,, ముఖ్యంగా విశ్రాంతి ఉద్యోగుల పైన, ఉద్యోగాలు చేస్తున్న వారి పైన , అమాయకులైన మహిళలపై నేర బూచి చూపుతూ వారి వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలను అమాంతము కొల్లగొట్టడం మొదలగు వాటిపై తగు జాగరుకతతో మన ఫోన్ లను

సరైన పద్ధతులు వాడుకోవలసిందిగా విన్నవించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటరామయ్య జిల్లా అధ్యక్షులు కే రామసుబ్బయ్య , అసోసియేట్ ప్రెసిడెంట్ గఫార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ వీ.కే మల్లారెడ్డి, ట్రెజరర్ ఎస్. ఖాసింవలి, వైస్ ప్రెసిడెంట్ డీ కయ్య, జాయింట్ సెక్రెటరీ వెంకటేశ్వరరాజు మరియు గౌరవ పెన్షనర్ల సంఘ సభ్యులు ఈ సైబర్ క్రైమ్ అవగాహన సదస్సులో పాలుపంచుకొని అభినందనలు తెలపడం జరిగినది.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**సెట్కూరు సీఈఓ డాక్టర్ కే.వేణుగోపాల్..**



**నంద్యాల బ్యూరో, మే19(నంది పత్రిక):–** నంద్యాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో యువతలో మాదక ద్రవ్యాల దుష్పరిణామాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, క్రమశిక్షణ మరియు ఆరోగ్యకరమైన జీవన విధానంపై చైతన్యం పెంపొందించే ఉద్దేశ్యంతో నిర్వహించడ మైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత మాదక ద్రవ్యాల మాయాజాలానికి లోనవుతూ తమ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అలవాటు ప్రారంభంలో సరదాగా కనిపించినప్పటికీ, తర్వాత అది వ్యక్తి ఆరోగ్యం, మానసిక స్థితి, కుటుంబ జీవితం మరియు సమాజంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు. యువత తమ లక్ష్యాలను గుర్తించి కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు.అలాగే విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణ మరియు సానుకూల ఆలోచనలతో ముందుకు సాగితే జీవితంలో ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించగలరని పేర్కొన్నారు. సోషల్ మీడియా మరియు చెడు స్నేహాల ప్రభావానికి లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటించాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల నేరాల సంఖ్య పెరగడం, కుటుంబ సంబంధాలు దెబ్బతినడం మరియు సమాజంలో అస్థిరత ఏర్పడుతుందని వివరించారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక నష్టాలపై వివరంగా అవగాహన కల్పించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని, కుటుంబ సభ్యులు మరియు సమాజంలో కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ కల్పనాధికారి సోమశివారెడ్డి మాట్లాడుతూ యువత తమ శక్తి సామర్థ్యాలను సరైన దిశలో వినియోగించుకోవాలని తెలిపారు. విద్యార్థులు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టి ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెడు అలవాట్లు, మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, కష్టపడి పనిచేసే వారికే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం యువత కోసం అమలు చేస్తున్న వివిధ నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి పథకాలను వినియోగించుకొని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులు మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించి సమాజంలో అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# టెక్వాండో పోటీల్లో నంద్యాల క్రీడాకారుల అద్భుత ప్రతిభ





## క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల సిటీ బ్యూరో మే 19 ( నంది పత్రిక )** రాష్ట్ర, జాతీయ స్థాయి టెక్వాండో పోటీల్లో నంద్యాల క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి, పతకాల పంట పండించారు. విజయనగరం మరియు తెలంగాణలోని గద్వాల్‌లలో జరిగిన వేర్వేరు పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను నంద్యాల మంత్రిగారి క్యాంపు కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ నెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు విజయనగరం రాజీవ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నంద్యాల క్రీడాకారులు ఘన విజయం సాధించారు. బంగారు పతకాలు పల్లవి, మౌనిక, ప్రణటేశ్వరి ,రజత పతకాలు సాయి నివేద్, అబ్దుర్ రెహమాన్, తేజస్విని, కాంశ్య పతకాలు లక్ష్మిప్రసన్న, తేజశ్రీ, అన్వార జోయ, మహిత, సూర్యానంద్, నీరజ సాధించారు అలాగే ఇదే నెలలో తెలంగాణ రాష్ట్రం గద్వాల్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లోనూ నంద్యాల క్రీడాకారులు తమ సత్తా చాటారు. బంగారు పతకాలు మౌనిక, జాయ్ ఏమీమా, సుఫ్యాన్ , రజత పతకాలు లక్ష్మి ప్రసన్న, అబ్దుర్ రెహమాన్ , కాంశ్య పతకాలు తేజస్విని, ఫైజాన్, రెహాన్, ఆబిద్, చౌదరి, మహిత, యజ్ఞయ్ నంద సాధించడం జరిగిందని తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులందరూ నంద్యాల టెక్వాండో మాస్టర్ అబ్దుల్ మజీద్ గారి వద్ద శిక్షణ పొందారు. క్రీడాకారులను ఇంతటి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన మాస్టర్ మజీద్‌ను మంత్రి ఫరూక్ గారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల క్రీడాకారులు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లా పేరును నిలబెట్టడం గర్వకారణమన్నారు.

క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వారికి ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు మరియు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.





# మందకృష్ణ మాదిగ కృషి ఫలితమే నేడు బుడగ జంగాలకు ఎస్సీ సంక్షేమ పథకాల అమలు.

**విజ్జి మాదిగ, ప్రేమ్ రాజ్ మాదిగ. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు.**



**నందికొట్కూరు మే 19( నంది పత్రిక )** బేడ బుడగ జంగాల సంక్షేమం మరియు ఆత్మగౌరవం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాట కృషి ఫలితంగా 2003లో నాటి సీఎం చంద్రబాబు నాయుడు బుడగజంగాలను ఎస్సీ జాబితాలో చేర్చి , మరల తొలగింపు తర్వాత నేడు సీఎం చంద్రబాబు నాయుడు బుడగ జంగాలకు ఏసి సంక్షేమ పథకాలు వర్తింప చేయడం హర్షించదగిన విషయమని ఇచ్చిన మాట నిలుపుకున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు విజ్జి మాదిగ, ప్రేమ్ రాజు మాదిగ, బేడ బుడగ జంగం నాయకులు సిరివాటి శంకర్, ధూపం శేఖర్ లు అన్నారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని బ్రహ్మంగారి మఠం ఫంక్షన్ హాల్ నందు ఎమ్మార్పీఎస్ మరియు బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాలకు ఎస్సీ సంక్షేమ పథకాల వర్తింపు అమలుపై సీఎం చంద్రబాబు నాయుడుకు మరియు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగకు పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు విజ్జి మాదిగ, ప్రేమ్ రాజు మాదిగ, రామకృష్ణ మాదిగ, నాగన్న మాదిగ పాల్గొని బేడ బుడగ జంగాల ప్రజలతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు కు మరియు మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం చేశారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో విజయం సాధించి మాదిగ మాదిగ ఉప కులాలకు న్యాయం చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ కే దక్కుతుందన్నారు . అంతేకాకుండా బేడ బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని, వారికి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని చేసిన పోరాట ఫలితంగా 2003 వ సంవత్సరంలో బుడగ జంగాల ప్రజలు విద్య వైద్య అవకాశాలను పొందన్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. నంద్యాలలో జరిగిన బుడగ జంగాల రాష్ట్ర స్థాయి సమావేశంలో మందకృష్ణ మాదిగ హాజరై సీఎం చంద్రబాబు నాయుడు ను కలిసి బేడ బుడగజంగాలు ఎదుర్కొంటున్న విషయాన్ని దృష్టికి తీసుకెళ్లడంతో నేడు సీఎం చంద్రబాబు నాయుడు బుడగ జంగాలకు న్యాయం చేసేలా ఎస్సీ సంక్షేమ పథకాలు వర్తింపచేయడం హర్షించదగిన విషయం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిరివాటి శేఖర్, రేవల్లి ఆంజనేయులు, తూర్పాటి పెద్ద స్వామి, ఉగ్గు తిరుపతయ్య, గంజాయి కొండలయ్య, ఇప్పే సుంకన్న, జి సాయికుమార్, ఎత్తు మోహన్, రమేష్, శివ, బి శేఖర్, ఏం పెద్దన్న మరియు బుడగ జంగాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాల కోర్టుల అభివృద్ధి, సిబ్బంది నియామకాలపై మంత్రి ఫరూక్ కి బార్ అసోసియేషన్ వినతి





**నంద్యాల సిటీ బ్యూరో మే 19 ( నంది పత్రిక )**నంద్యాల జిల్లా కేంద్రంలోని న్యాయస్థానాల బలోపేతానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ నంద్యాల బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి మరియు ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడి నేతృత్వంలోని కమిటీ సభ్యులు మంత్రి ఫరూక్ గారికి నంద్యాల కోర్టుల్లో ఎదురవుతున్న పలు సమస్యలను వివరించారు.నంద్యాలకు కొత్తగా శాంక్షన్ (మంజూరు) అయిన కోర్టులలో విధులు నిర్వహించడానికి అవసరమైన జడ్జిలను, ఇతర సిబ్బందిని తక్షణమే నియమించాలని , ప్రస్తుతం ఉన్న కోర్టు భవన సముదాయంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా అదనపు అంతస్తు నిర్మాణానికి అవసరమైన ఆర్థిక అనుమతులను వెంటనే మంజూరు చేయాలని, నంద్యాల కోర్టులకు ఒక ప్రత్యేక ప్రభుత్వ ప్లీడర్ ను నియమించి, కేసుల విచారణ మరింత వేగవంతం అయ్యేలా చూడాలని వినతి పత్రంలో కోరారు ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ నంద్యాల కోర్టుల అభివృద్ధికి, న్యాయవాదులు, కక్షిదారుల సౌకర్యార్థం తగిన చర్యలు తీసుకుంటామని, వినతిపత్రంలోని అంశాలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యవర్గ కమిటీ సభ్యులు మరియు పట్నంలోని పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలను పాటిస్తే- వేసవిలో ఆనందంగా గడిపేయవచ్చు.

**డిప్యూటీ సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ.**



**బద్వేల్, మే 19( నంది పత్రిక)**:వేసవిలో జాగ్రత్తలను పాటిస్తే ఆనందంగా గడిపేయవచ్చని, డిప్యూటీ సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ అన్నారు. బద్వేల్ మండలంలోని బయనపల్లెలో మంగళవారం లార్వా, ఫీవర్ ,డయేరియా కేసులపై వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడి సెంటర్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ, రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున, ఉదయం 10 గంటలలోపు సాయంత్రం ఐదు గంటల తర్వాత బయట పనులను చూసుకోవాలన్నారు. బయటకు పోవలసి వస్తే గొడుగు, తెల్లని నూలు వస్త్రాలు, చలువ అద్దాలను ధరించాలన్నారు. మజ్జిగ, టెంకాయ నీళ్లు, పండ్ల రసాలు, తేలికగా జీర్ణమయ్యే పదార్థాలను తీసుకోవాలన్నారు. కుండలోనున్న మంచినీటిని త్రాగాలన్నారు. ఈ సర్వేలో లార్వా ఉన్న నీటిని పడవేయించామన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను వైద్య సిబ్బంది వద్ద అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మురికి కాలువల వద్ద అబ్బేట్ చెల్లించామన్నారు. ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. 104, విలేజ్ హెల్త్ క్లినిక్ లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. నిరంతరం వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, వారికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ భవాని, వైద్య సిబ్బంది అఖిలభాను, రాజమ్మ, బాలరాణి, ప్రజలు పాల్గొన్నారు.



# వైసిపి పాలనలోనే దళితులపై దాడులు దౌర్జన్యాలు.

**వీరం ప్రసాద్ రెడ్డి. మార్కెట్ యార్డ్ చైర్మన్**



**నందికొట్కూరు మే 19( నంది పత్రిక)** వైసిపి పాలనలో రాజకీయ అండతో అధికారాన్ని దుర్విని యోగం చేసి దళితులపై హింస పూరితమైన దాడులు చేసి హత్యలు చేసిన ఘనులు వైసిపి ప్రభుత్వం పాలకులని అందుకు నిదర్శనమే మాజీ వైసీపీ ఎమ్మెల్సీ డ్రైవరైనా దళితుడు వీధి సుబ్ర హ్మణ్యం హత్యని, అదేవిధంగా కరోనా సమయంలో దళితుడు డాక్టర్ సుధాకర్ ప్రభుత్వాన్ని లోపాన్ని ఎత్తి చూపిస్తూ ఆందోళన చేయడంతో సస్పెండ్ చేయడమే కాకుండా బహిరంగ వేధింపుల గురై మరణించిన ఉదాంత ఘటనలు అని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మాంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి ఆరోపించారు. వైసిపి ప్రభుత్వ పాలనలో దళితులపై జరిగిన దాడులు దౌర్జన్యాలపై ఎస్సీ కాలనీలో సందర్శన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని ఎస్సీ కాలనీ ఏబీఎం పాలెం లో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మండ్రా శివానందరెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి మరి టిడిపి నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో సమావేశమై వైసీపీ పాలనలో దళిత ప్రజలపై వైసిపి నాయకులు చేసిన నేరాలు ఘోరాలపై టీడీపీ నాయకులు సమావేశంలో ఎస్సీ ప్రజలకు అవగాహన కల్పించారు. అక్కడ వర్గాల సంక్షేమ కోసం పాటుపడుతున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు షకీల్ అహ్మద్, నిమ్మకాయల మోహన్, కళాకర్, ఎస్సీ సెల్ నాయకులు నిమ్మకాయల రాజు, బొల్లెద్దుల రాజన్న,మాజీ కౌన్సిలర్స్ భాస్కర్ రెడ్డి, ధర్మారెడ్డి, టిడిపి నాయకులు బ్రహ్మయ్య ఆచారి, అబ్దుల్లా, ఎల్లయ్య ఆచారి, సత్యానందం, రమణమ్మ, ప్రవీణ్ రగడ, మరియు ఏబీయం పాలెం నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి మండలఅధికారులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 19నంది పత్రిక** బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల అధికారులు కోరారు. ఆళ్ళగడ్డ లో ప్రభుత్వ "బడిపిలుస్తోంది" కార్యక్రమం మంగళవారం ఆళ్ళగడ్డ మండల స్పెషల్ ఆఫీసర్ హరిగోపాల్, తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపిడిఓ నూర్జహాన్, ఎం ఈ ఒ శోభా వివేకవతి, ఐసిడీఎస్ సూపర్ వైజర్స్ దస్తగిరమ్మ, పార్వతి, ప్రధాన ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈసందర్భంగా 5+ వయస్సు గల పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, షూస్, రుచికరమైన మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన, నాణ్యమైన విద్య అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సేవల గురించి అవగాహన కల్పించారు. అలాగే 5+ వయస్సు గల కొంతమంది పిల్లలను వారి తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలకు తీసుకువచ్చి, ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.



# ఘోస్ట్ బర్డ్... సీజన్ కో రంగు మార్చుతుంది!

ప్రకృతిలో జీవరాశుల మనుగడ ఎన్నో అద్భుతాలకు, వింతలకు నిలయం. పరిసరాలకు అనుగుణంగా తమను తాము మార్చుకుంటూ జీవించే ఎన్నో జీవులు మనల్ని ఆశ్చర్యపరుస్తాయి. ఈ కోవకే చెందింది వైట్-టైల్డ్ టార్మిగాన్ (ఔష్ట్రఊవ్ఖఅశ్రీవఎ్ఖతీఎఅస్త్రుఅ) అనే చిన్న పక్షి. ఉత్తర అమెరికాలోని ఎత్తైన పర్వత ప్రాంతాల్లో నివసించే ఈ పక్షి, రుతువులకు అనుగుణంగా తన రంగును పూర్తిగా మార్చుకోగలదు. శీతాకాలంలో ఈ పక్షి శరీరం మొత్తం మంచులా స్వచ్ఛమైన తెలుపు రంగులోకి మారిపోతుంది. దీనివల్ల మంచుతో కప్పబడిన పరిసరాల్లో శత్రువుల కంట పడకుండా సులభంగా కలిసిపోతుంది. అదే వేసవి, వసంత కాలాల్లో దీని ఈకలు బూడిద, గోధుమ రంగు మచ్చలతో విభిన్నంగా ఉంటాయి. ఇది రాళ్లు, టండ్రా నేలపై సులభంగా దాక్కోవడానికి సహాయపడుతుంది. ఈ అద్భుతమైన అనుసరణే దీని మనుగడకు కీలకం. సుమారు అర కిలో బరువుండే ఈ పక్షి తోక ఎప్పుడూ తెల్లగానే ఉంటుంది. అందుకే దీనికి "వైట్-టెయిల్డ్" అనే పేరు వచ్చింది. దీని కాళ్లపై దట్టమైన ఈకలు ఉండి, "స్నో ప్యాంట్స్" లాగా చలి నుంచి రక్షణ కల్పిస్తాయి. అంతేకాకుండా, మంచు మీద తేలికగా నడిచేందుకు "స్నోషూస్" లాగా కూడా ఉపయోగపడతాయి. చాలా నిశ్శబ్దంగా, అప్రమత్తంగా ఉండటం వల్ల దీనిని 'ఘోస్ట్ బర్డ్' అని కూడా పిలుస్తుంటారు. ప్రస్తుతం ఈ పక్షి జాతికి ఎలాంటి ప్రమాదం లేదని ఐయూసీఎన్ (ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచుర్) స్పష్టం చేసింది.

# విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

**నిబంధనల మేరకు కఠిన చర్యలు తప్పవ్**

**జనగణన కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలి**

**ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరంబ్యూరో చీఫ్ , మే 19,నంది పత్రిక** విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులకు పాల్పడితే నిబంధనల మేరకు కఠిన చర్యలు తప్పవని ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. దేశవ్యాప్తంగా చేపడుతున్న జనగణన కార్యక్రమం ప్రజల సంక్షేమానికి అత్యంత కీలకమైనదని, ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల భీమవరం పట్టణంలో విధులు నిర్వహిస్తున్న స్వర్ణ అవార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ కె.వి.ఆర్.కిషోర్పై జరిగిన దాడి ఘటనకు సంబంధించిన వివరాలను ఏపీజీఏఏ జిల్లా శాఖ ప్రతినిధులు మంగళవారం కలెక్టరేట్లోని చాంబర్ నందు ఇన్చార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జనగణన కార్యక్రమం దేశంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి ప్రజల వివరాలను సేకరించే బాధ్యత నిర్వహిస్తున్నందున వారికి ప్రజలు సహకరించాలని కోరారు. భీమవరం 25వ వార్డు ఎస్పీ స్ట్రీట్ లో విధులు నిర్వహిస్తున్న కె.వి.ఆర్. కిషోర్పై జరిగిన దాడిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందని, ఈ ఘటనపై సంబంధిత పోలీస్ స్టేషన్లో మే 17న ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇటువంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించడం చట్టవిరుద్ధమని పేర్కొన్న ఆయన, జనగణనకు వచ్చిన సిబ్బందిపై ప్రజలకు ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయాన్ని లేదా జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. జనగణన వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజల సహకారం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఇన్చార్జ్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ను కలిసిన వారిలో ఏపీ జీఏఏ జిల్లా అధ్యక్షులు వై.మోహన్ రావు, జిల్లా కార్యదర్శి జి. జక్రయ్య, స్వర్ణ అవార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ కె.వి.ఆర్. కిషోర్, భీమవరం తాలూకా కార్యాలయం సభ్యులు యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత భూముల జాబితా (22-ఏ) కేసుల సత్వర పరిష్కారానికి రైతులు తమ భూములకు సంబంధించిన అన్ని రికార్డులు, ఆధారాలతో విచారణకు హాజరుకావాలి

**ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**బీమవరం బ్యూరో చీఫ్ మే 19 నంది పత్రిక** జాయింట్ కలెక్టర్ ఛాంబర్లో ప్రకటించిన నిర్వహించిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో భాగంగా నిషేధిత భూముల జాబితా (22-ఏ)కు సంబంధించిన దరఖాస్తులపై ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సంబంధిత మండలాల తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, రెవెన్యూ అధికారుల సమక్షంలో భూ వివాదాల పరిష్కారానికి సంబంధించి వచ్చిన వినతులను పరిశీలించారు. విచారణ సందర్భంగా మొత్తం 15 దరఖాస్తులను పరిశీలించగా, అందులో 8 కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. మిగిలిన 7 కేసులు అవసరమైన పత్రాలు, ఆధారాలు సమర్పించకపోవడంతో తదుపరి విచారణ కోసం వచ్చే వారానికి వాయిదా వేసినట్లు వెల్లడించారు. రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్బుక్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఆదంగల్, ఫీల్డ్ మెజర్మెంట్ బుక్స్ (ఫీవీదీ), పన్ను రసీదులు తదితర అవసరమైన రికార్డులను పూర్తి స్థాయిలో సమర్పించాలని సూచించారు. అన్ని ఆధారాలు సమర్పించిన పక్షంలో కేసుల పరిష్కారం వేగవంతంగా జరిగి రైతులకు న్యాయం త్వరితగతిన అందుతుందని తెలిపారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా 22-ఏ జాబితాలో ఉన్న భూములపై రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పారదర్శకంగా విచారణలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ప్రతి కేసును నిష్పక్షపాతంగా పరిశీలించి అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, తహసీల్దార్లు, సర్వేయర్లు, అర్జీదారులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య ఆశయం నేటి తరానికి స్ఫూర్తిదాయకం.

**సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న.**

**కేసముద్రం, మే 19(నంది పత్రిక)**:మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆదర్శాలకు కట్టుబడి సమానత్వ సమాజమే లక్ష్యంగా జీవించిన మహనీయుడు, మహా మానవతవాది కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని పురస్కరించుకొని సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం, తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వామ్య రాచరిక పాలనకు వ్యతిరేకంగా నిలబడి మడమ తిప్పని యోధునిగా చరిత్రకెక్కిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు సుందరయ్య అని కొనియాడారు. ఆ మహనీయుని బాటలో కమ్యూనిస్టులు అందరూ ఐక్యమై ముందుకు సాగి మతోన్మాద పెనుభూతాన్ని తరిమి కొట్టాల్సిన అవసరం ఉందని, కమ్యూనిస్టులందరూ సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మార్తినేని పాపారావు, బొబ్బల యాకూబ్ రెడ్డి, మోడెం వెంకటేశ్వర్లు, చాగంటి కిషన్ జల్లే జయరాజు, అల్పుగొండ సావిత్ర, నీరుటి జలంధర్, సోమారపు ఎల్లయ్య, ఎస్కే యాకూబ్ పాషా, ఎస్.కె పాషా పాల్గొన్నారు.



# ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది





**సముద్రంలో చేపల వేట నిషేధిత కాలంలో మెరైన్ మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక భరోసా**

**జిల్లాలో అర్హులైన 1,774 మత్స్యకార కుటుంబాలకు రూ.3.55 కోట్లు లబ్ధి**

**ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**బీమవరం బ్యూరో చీఫ్ 19 నంది పత్రిక** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తొలుత నెల్లూరు జిల్లా సున్ని పెంటలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్న "మత్స్యకారుల సేవలో" కార్యక్రమాన్ని వర్చువల్ గా తిలకించారు. అనంతరం జిల్లాలోని 1,774 మెరైన్ మత్స్యకార కుటుంబాలకు రూ.3,54,80,000ల వేట నిషేధిత భృతి నమూన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ వరకు చేపల సంరక్షణ మరియు సముద్ర జీవ వైవిధ్య పరిరక్షణ దృష్ట్యా సముద్రంలో చేపల వేట నిషేధం కొనసాగు తుందన్నారు. ఈ సమయంలో మత్స్యకార కుటుంబాలు ఉపాధి కోల్పోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నదన్నారు. జిల్లాలోని 1,774 మత్స్యకార కుటుంబాలకు సంబంధించి సుమారు రూ.3.55 కోట్ల మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. వేట విరామ సమయంలో మత్స్యకారులు తమ బోట్ల మరమ్మత్తులు చేపట్టడంతో పాటు వలల నాణ్యతను పరిశీలించుకోవాలని సూచించారు. అదేవిధంగా సముద్రపు నాచు (సీ వీడ్) పెంపకం వంటి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకోవాలని మత్స్యకారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ డి.శ్రీనివాస్, సహాయ సంచాలకులు ఎల్.ఎల్.ఎన్. రాజు, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మైల వసంతరావు, ఉపాధ్యక్షులు

బాలాజీ, మత్స్య శాఖ అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 399 భూ సమస్యల పరిష్కారం

**ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలందిస్తున్న జిల్లా యంత్రాంగం**

**ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరంబ్యూరో చీఫ్ : మే 19,నంది పత్రిక .** ప్రజలకు భూ సంబంధిత సమస్యలపై వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం చేపట్టిన రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 18 విడతలుగా నిర్వహించిన క్లినిక్స్లో మొత్తం 399 దరఖాస్తులను పరిష్కరించినట్లు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు అనుబంధంగా రెవెన్యూ క్లినిక్స్ను సమాంతరంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భూ సంబంధిత సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించడం, ప్రజలకు రెవెన్యూ సేవలను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. 2025 డిసెంబర్ 29న ప్రారంభమైన ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం ద్వారా 2026 మే 18 వరకు మొత్తం 18 విడతలుగా రెవెన్యూ క్లినిక్స్ నిర్వహించబడినట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా ఈ కాలంలో మొత్తం 684 దరఖాస్తులు స్వీకరించగా, వీటిలో 261 దరఖాస్తులను పరిష్కరించగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 138 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న 285 దరఖాస్తులు వివిధ దశలలో పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. డివిజన్ల వారీగా పరిశీలిస్తే, భీమవరం డివిజన్ పరిధిలోని ఏడు మండలాల నుండి 294 దరఖాస్తులు అందగా, వాటిలో 107 దరఖాస్తులను పరిష్కరించామని, 55 దరఖాస్తులను తిరస్కరించామని, ఇంకా 132 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు. అలాగే నరసాపురం డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాల నుండి 253 దరఖాస్తులు అందగా, 104 దరఖాస్తులను పరిష్కరించామని, 50 దరఖాస్తులను తిరస్కరించామని, ఇంకా 99 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం డివిజన్ పరిధిలోని ఐదు మండలాల నుండి 137 దరఖాస్తులు అందగా, 50 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, 33 దరఖాస్తులను తిరస్కరించామని, ఇంకా 54 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు. పరిష్కారానికి మిగిలిన దరఖాస్తులన్నీ సంబంధిత అధికారులచే వివిధ స్థాయిలలో పరిశీలనలో ఉన్నాయని, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై



ఎటువంటి వివాదాలు తలెత్తకుండా పూర్తి స్థాయిలో వాస్తవాలను పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతోందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలకు సమర్ధవంతమైన పరిష్కారం లభిస్తున్నందున ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మెరుగైన వైద్య సేవలు అందించడంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో పశ్చిమ గోదావరి జిల్లా పీహెచ్సిలు

**34 పిహెచ్సిలో 33 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 'ఊ' గ్రేడ్**

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**బీమవరం బ్యూరో చీఫ్ మే 19 నంది పత్రిక** పశ్చిమ గోదావరి జిల్లా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబరిచి మరోసారి జిల్లా వైద్య ఆరోగ్య వ్యవస్థ ప్రతిష్టను నిలబెట్టాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తాజా పనితీరు అంచనాల్లో జిల్లాలోని 34 పీహెచ్సిలలో 33 కేంద్రాలు 'ఊ' గ్రేడ్ సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంతర పర్యవేక్షణ, వైద్య సిబ్బంది కృషి, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పమే ఈ విజయానికి కారణమని కలెక్టర్ తెలిపారు. అవుట్ పేషెంట్ సేవలు, ఇన్ పేషెంట్ సేవలు, ల్యాబ్ పరీక్షలు, గర్భిణీ సేవలు, ప్రసవాలు తదితర కీలక ఆరోగ్య సూచికల ఆధారంగా పీహెచ్సిలు పనితీరును అంచనా వేయడం జరుగుతుందని చెప్పారు. పీహెచ్సీల పనితీరును అవుట్ పేషెంట్ సేవలు, ఇన్ పేషెంట్ సేవలు, ల్యాబ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రసవాల నిర్వహణ, టీకాల కార్యక్రమం, తల్లి-శిశు సంక్షేమ సేవలు, వ్యాధి నిరోధక చర్యలు వంటి పలు కీలక ఆరోగ్య సూచికల ఆధారంగా అంచనా వేయడం జరుగుతుందని వివరించారు. జిల్లాలో వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది, ఇతర ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించడం వల్ల రాష్ట్ర స్థాయిలో జిల్లాకు ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని కలెక్టర్ అభినందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు అందించడంలో పీహెచ్సీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయి పనితీరును కొనసాగిస్తూ ప్రజలకు మరింత నాణ్యమైన, సమగ్ర వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సేవా తత్వంతో పనిచేసి జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి కొనసాగించాలని కలెక్టర్ సూచించారు..

## రేపు మే 20న కలెక్టరేట్లో నిర్వహించనున్న వర్క్ షాప్ లో ఎమ్ ఎస్ ఎం ఈలు, స్టార్టప్లు, యువ ఆవిష్కర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

**ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**

**బీమవరం బ్యూరో చీఫ్ మే 19నంది పత్రిక** కలెక్టరేట్ లోని చాంబర్ నందు మంగళవారం ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రేపు నిర్వహించనున్న వర్క్ షాప్ అవగాహన కార్యక్రమంపై జిల్లా పరిశ్రమల శాఖ అధికారితో సమీక్షించారు. భారత ప్రభుత్వ శాస్త్ర & సాంకేతిక మంత్రిత్వ శాఖకు చెందిన డీఎస్ఐఆర్ సంస్థ ఆధ్వర్యంలోని ఎన్ ఆర్ డి సి, ఆంధ్రప్రదేశ్ ఎం ఎస్ ఎం ఇ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో "ఆవిష్కరణల ద్వారా ఎంఎస్ఎంఇ/ స్టార్టప్ల బలోపేతం. మేధో సంపత్తి హక్కులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ & వాణిజ్యీకరణ" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనుందని ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం రేపు మే 20 ఉదయం 10 గంటల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వర్క్షాప్ ప్రధాన ఉద్దేశ్యం ఎం ఎస్ ఎం ఈ మరియు స్టార్టప్లకు మేధో సంపత్తి హక్కులు అయిన పేటెంట్లు, ట్రేడ్మార్క్లు, డిజైన్లు, కాపీరైట్స్, జిఐ, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, వాణిజ్యీకరణ అవకాశాలు మరియు ఆవిష్కరణల ప్రోత్సాహంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారికి ప్రత్యేక ఐపి & టెక్నాలజీ ట్రాన్స్ఫర్ క్లినిక్ ద్వారా మార్గదర్శకత్వం కూడా అందించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎన్ ఆర్ డి సి సైంటిస్ట్ & ఇన్ఛార్జ్, ఓ ఆర్ సి భువనేశ్వర్ ఎన్ ఆర్ డి సి ప్రాజెక్ట్ హెడ్, పాలకొల్లు ఏపీ ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి పాల్గొననున్నారు. ఈ వర్క్షాప్లో పాల్గొనడానికి ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని స్పష్టం చేశారు. ఎమ్ ఎస్ ఎం ఈలు, స్టార్టప్లు, యువ ఆవిష్కర్తలు మరియు సంబంధిత సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ లింకు నందు రిజిస్ట్రేషన్ ష్ట్రీజూం://టశీతీఎం.స్త్రశ్రీవ/ 9ఖ్రంంటఎణశీ×29చీ69స్త్ర7 చేసుకోవాలని సూచించారు.



# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వంపై విష ప్రచారం సిగ్గుచేటు

**వాస్తవాలు ఒక వైపుఢ వైసీపీ అబద్ధాలు మరోవైపు**

**- మత్స్యకారుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే వైసీపీకి నిద్ర పట్టడం లేదు**

**- అబద్ధాల వల వేసి మత్స్యకారులను మోసం చేయాలనుకుంటున్న వైసీపీ**

**- వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**అమరావతిబ్యూరో చీఫ్ , మే 19నంది పత్రిక** కుక్క తోక వంకర వైసీపీ నేతల బుద్ధి చిందరవందర అని వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజలకు మంచి జరుగుతుంటే జీర్ణించుకోలేక అబద్ధాలు, విష ప్రచారాలతో రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మత్స్యకారుల ఖాతాల్లో కోట్ల రూపాయల సంక్షేమ నిధులు నేరుగా జమ అవుతున్నా, వాస్తవాలను వక్రీకరించి ప్రభుత్వంపై బురదజల్లడం వైసీపీకి, వారి మానస పుత్రిక, అబద్ధాల నిండు కుండ సాక్షి దినపత్రికకు అలవాటైపోయిందన్నారు. గతంలో మత్స్యకారులను మోసం చేసి ఇప్పుడు వారిపట్ల ప్రేమ నటించడం ప్రజలను మభ్యపెట్టే రాజకీయ డ్రామా తప్ప మరొకటి కాదని అచ్చెన్నాయుడు ఘాటుగా వ్యాఖ్యానించారు. మత్స్యకారుల సంక్షేమంపై అసత్యాలు ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మంత్రి హెచ్చరించారు. సాక్షి పత్రికలో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కూటమి ప్రభుత్వంపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.గత ఐదేళ్లలో మత్స్యకారులను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూసిన వారు, ఇప్పుడు మత్స్యకారుల సంక్షేమంపై మాట్లాడటం హాస్యాస్పదం. మా ప్రభుత్వం మాటలు కాదుఢ నేరుగా మత్స్యకారుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తోంది. అర్హులైన ఒక్క మత్స్యకారుడికి కూడా అన్యాయం జరగకుండా పూర్తి పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం అని స్పష్టం చేశారు. సముద్ర జీవ సంపదను పరిరక్షించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల చేపల వేట నిషేధ కాలం అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సమయంలో ఉపాధి కోల్పోయే సముద్ర మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందన్నారు. గతంలో కేవలం బియ్యం పంపిణీతో సరిపెట్టారని, 2014-15లో రూ.2 వేల నగదు, 2016-18 మధ్య రూ.4 వేల సహాయం ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదని గుర్తు చేశారు. 2019లో వేట నిషేధ భృతిని రూ.10 వేలకు పెంచాం. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దాన్ని రూ.20 వేలకు పెంచి మత్స్యకార కుటుంబాలకు నిజమైన అండగా నిలిచింది అని మంత్రి తెలిపారు. మోటారు లేని పడవల యజమానులు, సిబ్బందిని కూడా పథకం పరిధిలోకి తీసుకొచ్చి, అర్హులైన ప్రతి కుటుంబానికి సంతృప్తి స్థాయిలో భృతి అందిస్తున్నామని చెప్పారు. 2025-26 సంవత్సరంలో 1,21,433 మత్స్యకార కుటుంబాలకు రూ.242.866 కోట్లు చెల్లించామని, 2026-27 సంవత్సరానికి మొత్తం 1,52,248 మంది మత్స్యకారులను గుర్తించి, అందులో 1,30,796 మందికి భృతి చెల్లింపుల కోసం సిఫార్సు చేశామని వెల్లడించారు. ఇందుకోసం రూ.261.592 కోట్ల బడ్జెట్ ప్రతిపాదించగా, ఇప్పటివరకు రూ.254.886 కోట్లు విడుదలైనట్లు తెలిపారు.

వైసీపీ హయాంలో సంక్షేమం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. మా ప్రభుత్వం మాత్రం మత్స్యకారుల గడపకు సంక్షేమాన్ని తీసుకెళ్తోంది. జాబితాలను పారదర్శకంగా ప్రచురిస్తూ, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను కూడా ఏర్పాటు చేశాం అని పేర్కొన్నారు. డీజిల్ సబ్సిడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. 2018-19 వరకు లీటరుకు కేవలం రూ.6.03 మాత్రమే సబ్సిడీ ఇచ్చాం. 2019 నుంచి దాన్ని రూ.9కు పెంచింది మా ప్రభుత్వమే. మోటరైజ్డ్ పడవలకు నెలకు 300 లీటర్లు, మెకనైజ్డ్ పడవలకు నెలకు 3000 లీటర్ల వరకు, వేట నిషేధ కాలం మినహా సంవత్సరానికి 10 నెలల పాటు సబ్సిడీ అందిస్తున్నాం అని తెలిపారు. నూణ స్మార్ట్ కార్డుల ద్వారా కొనుగోలు సమయంలోనే నేరుగా సబ్సిడీ అందే విధంగా వ్యవస్థను పారదర్శకంగా మార్చాం. రాష్ట్రవ్యాప్తంగా 98 నూణ అవుట్‌లెట్లు, అందులో 8ూఖీజూఖీ అవుట్‌లెట్లు ద్వారా సబ్సిడీ డీజిల్ అందుబాటులో ఉంది అని తెలిపారు. ప్రస్తుతం 21,093 చేపల వేట పడవలు నూణ డీజిల్ సబ్సిడీ పొందుతున్నాయని, 2025-26లో ఈ సంఖ్య 21,935కు చేరిందన్నారు. 2019-20 నుంచి ఇప్పటివరకు మొత్తం రూ.183.04 కోట్ల డీజిల్ సబ్సిడీ మత్స్యకారులకు అందించామని తెలిపారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు నిలిచిపోయాయన్న ఆరోపణలను కూడా ఆయన ఖండించారు. 2024-25లో 63 క్లెయిమ్‌లకు రూ.3.15 కోట్లు, 2025-26లో 113 క్లెయిమ్‌లకు రూ.5.65 కోట్లు చెల్లించామని తెలిపారు. 50 ఏళ్లు పైబడిన మత్స్యకారులకు నెలకు రూ.4 వేల సామాజిక భద్రతా పింఛన్ అందిస్తున్నామని, 68,632 మంది లబ్ధిదారులకు రూ.330 కోట్లు చెల్లించామని తెలిపారు. రూ.2,419.61 కోట్లతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. విశాఖ, కాకినాడ, నిజాంపట్నం, మచిలీపట్నం తదితర ప్రాంతాల్లో మత్స్య మౌలిక సదుపాయాల అభివృద్ధి కొనసాగుతోందన్నారు. అబద్ధాలు, అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే రోజులు ముగిశాయి. గణాంకాలు, పారదర్శకత, ప్రత్యక్ష లబ్ధితో కూటమి ప్రభుత్వం మత్స్యకారుల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తోంది.

మత్స్యకారుల సంక్షేమంపై ఎవరైనా విష ప్రచారం చేస్తే ప్రజల ముందే అసలు నిజాలు బయటపెడతాం అని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

## సెన్సస్ విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులపై మానసిక ఒత్తిడి తగ్గించాలి

**టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్**



**కేసముద్రం, మే 19(నంది పత్రిక):** సెన్సస్ విధుల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు, సిబ్బందిపై అధికారులు ప్రారంభ దశ నుంచే అనవసర ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదని, వెంటనే అధికారులు ఈ పద్ధతిని మార్చుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో గల కేసముద్రం స్టేషన్ లో అధికారుల తొందరపాటు తనానికి, సిబ్బందిపై పెంచుతున్న అనవసర ఒత్తిడికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులతో ఇంటింటి గణన ప్రక్రియలో మొదటి మూడు రోజులు గూగుల్ మ్యాప్ ఆధారంగా హద్దులను గుర్తించడం, పరిధులను అర్థం చేసుకోవడం, ప్రాంతాలను సరిపోల్చుకోవడంలోనే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వచ్చిందని, గ్రామీణ ప్రాంతాల్లో స్పష్టమైన మ్యాపింగ్ లేకపోవడం వల్ల సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం, సమాచారం అందించే వ్యక్తులు చాలాసార్లు అందుబాటులో లేకపోవడం వల్ల గణన ప్రక్రియ ఆలస్యమవుతోందని, ఒకే ఇంటికి పలుమార్లు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉండటంతో ఉదయం 10 గంటలు దాటితే బయట తిరగలేని పరిస్థితి నెలకొందని, మండుతున్న ఎండల్లో సిబ్బంది ఇంటింటికి తిరిగి విధులు నిర్వహించడం కష్టసాధ్యంగా మారిందన్నారు. అయినప్పటికీ సెన్సస్ సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తున్నారని, ఈ కష్టాలను అర్థం చేసుకోలేని అధికారులు ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిరోజూ సంఖ్య పెంచాలి, త్వరగా పూర్తి చేయాలి, టార్గెట్ చేరాలి అంటూ పదేపదే ఒత్తిడి తీసుకురావడం అధికారుల తొందరపాటుకు నిదర్శనమని విమర్శించారు. ఇలా ఒత్తిడి చేయడం సెన్సస్ సిబ్బందిలో మానసిక ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గణన పూర్తి చేయాల్సిన సమయం జూన్ 9 అని ప్రభుత్వమే నిర్ణయించిందని, ఇంకా సుమారు 20 రోజుల సమయం ఉందని గుర్తు చేశారు. సునాయాసంగా, సమగ్రంగా గణన పూర్తి చేసే అవకాశాలు మెండుగా ఉన్నప్పటికీ, ప్రారంభ దశ నుంచే అధికారుల తొందరపాటు ఎందుకో అర్థం కావడం లేదని విమర్శించారు. సెన్సస్ వంటి అత్యంత కీలకమైన ప్రక్రియలో వేగం కంటే ఖచ్చితత్వం ముఖ్యమని అధికారులు గుర్తించాలని, ఒత్తిడి ద్వారా కాదు, సహకారం అవగాహన ద్వారా మాత్రమే సమగ్ర గణన సాధ్యమవుతుందని వివరించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని సిబ్బందిపై అనవసర ఒత్తిడిని తగ్గించి, వారికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. భగ్గుమంటున్న మండుటెండలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు కొమ్ము రాజేందర్, ఉపాధ్యాయులు సురేష్, జ్యోతి శ్రీ, రేవతి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు నియోజకవర్గం లో 12 కోట్ల 90 లక్షల రూపాయల నిధులతో మూడు ఆర్. అండ్. బి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రులు బిసి జనార్ధన్ రెడ్డి డా. నిమ్మల రామానాయుడు





### రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి మహర్దశ, పెద్దపేట.

**పాలకొల్లు బ్యూరో చీఫ్ మే 19నంది పత్రిక** రాష్ట్రాన్ని గుంతలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దటమే ప్రధాన లక్ష్యం అని అలాగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం పాలకొల్లు నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు విచ్చేసి మంత్రి వర్యులు పాలకొల్లు పట్టణం బ్రాడి పేటలో ఏర్పాటుచేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం, అభివృద్ధికి 3 వేల కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభించిందని అన్నారు. రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతాలలో కూడా ప్రజలు రోడ్ల విషయమై అవస్థలు పడకుండా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఆరు మూల గ్రామాల సైతం రోడ్లను నిర్మించడమే కాక సుందరీకారంగా చేసి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలని నేపథ్యంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తుందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి పథకాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలను కూడా సమాంతరంగా ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. రాష్ట్రానికి పారిశ్రామిక రంగాలకు సంబంధించి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. ఏ ప్రాంతాలలో ఏ పరిశ్రమ స్థాపిస్తే త్వరగా అభివృద్ధి చెంది యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయో ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో 27 వేల కిలోమీటర్ల మేరకు గుంతలు పూరచడం జరిగిందని అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో కిడ్నీ బాధితులకు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందకరంగా ఉందని అన్నారు.



## బాధిత కుటుంబాలకు మాజీ ఎంపీ పరామర్శ.





**కేసముద్రం, మే 19(నంది పత్రిక):** మంగళవారం కేసముద్రం, ఇనుగుర్తి మండలాల్లో పర్యటించిన మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల రమేష్ మాతృమూర్తి, ఇనుగుర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పింగళి శ్రీనివాస్ మాతృమూర్తి, ఇనుగుర్తి మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు ఓర్సు కొమురయ్య సతీమణి రాములమ్మ లు ఇటీవల పరమపదించగా మంగళవారం మాజీ ఎంపీ మాలోత్ కవిత మరణించిన వారి చిత్ర పటాలకు స్థానిక నాయకులతో కలిసి నివాళులర్పించి ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీ వెంట బిఆర్ఎస్ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.



## గద్దల ప్రభాకర్ కుటుంబానికి 75 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసిన సమ్మిగౌడ్ ఫౌండేషన్.

**కేసముద్రం, మే 19(నంది పత్రిక):** ఉప్పరపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఓ విషాద ఘటన అదే సమయంలో మానవత్వానికి ప్రతీకగా నిలిచిన ఓ సేవా కార్యక్రమం ప్రస్తుతం గ్రామ ప్రజల హృదయాలను కదిలిస్తోంది. ఈ కాలంలో మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు కనుమరుగైపోతున్నాయనే భావన నెలకొంటున్న వేళఢ ఓ నిరుపేద దళిత కుటుంబం కష్టాన్ని తన కుటుంబ బాధగా భావించి ఆదుకోవడానికి ముందుకొచ్చిన "సమ్మి గౌడ్ ఫౌండేషన్" మరోసారి తన సేవా తత్వాన్ని చాటుకుంది. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గద్దల ప్రభాకర్ రోజువారి కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే విధి వక్రించి గత వారం రోజుల కిందట వడదెబ్బతో ప్రభాకర్ అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం ఒక్కసారిగా దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయింది. ఇంటి పెద్దను కోల్పోయిన భార్య గద్దల సునీత ప్రస్తుతం గ్రామ పంచాయతీలో సఫాయి పని చేస్తూ ముగ్గురు ఆడపిల్లలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. గద్దల శిరీష, గద్దల అనూష లకు వివాహం జరగగా ఇంకా పెళ్లి కాని చిన్న కూతురు గద్దల హరీష భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే పేదరికంతో సతమతమవుతున్న ఆ కుటుంబానికి ప్రభాకర్ మరణం గుండెలవిసే విషాదాన్ని మిగిల్చింది. ఇలాంటి సమయంలో చాలామంది వచ్చి పరామర్శించి వెళ్తారుఢ ఓదార్పు మాటలు చెబుతారుఢ కానీ ఆ తర్వాత ఆ కుటుంబం ఎలా బతుకుతుందో ఆలోచించే వారు చాలా అరుదు. "సమ్మి గౌడ్ ఫౌండేషన్" అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ మాత్రం పూర్తిగా భిన్నంగా స్పందించారు. "చనిపోయిన రోజు జనం ఉంటారుఢ పది రోజుల కార్యక్రమాలు పూర్తయ్యాకే అసలు బాధ మొదలవుతుంది. ఆకలి, ఆర్థిక ఇబ్బందులు, పిల్లల భవిష్యత్తు ఆ సమయంలోనే కుటుంబాన్ని వెంటాడతాయి. అలాంటి సమయంలో ఆదుకునే చేతులే నిజమైన బంధుత్వం" అనే మానవీయ దృక్పథంతో స్పందించిన తీరు ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురిచేసింది. ప్రభాకర్ చనిపోయిన మరుసటి రోజు పరామర్శించిన సమ్మిగౌడ్ తాను ప్రస్తుతం గ్రామంలో లేకపోయినాఢ ఆ కుటుంబం ఆకలితో అలమటించకూడదనే ఆలోచనతో వెంటనే తన ఫౌండేషన్ సభ్యులను రంగంలోకి దించారు. ప్రభాకర్ కుటుంబానికి నెలరోజుల పాటు సరిపడే విధంగా 75 కిలోల బియ్యంతో పాటు పప్పులు, నూనె, కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకులను పంపించి గ్రామ పెద్దల సమక్షంలో బాధిత కుటుంబానికి అందజేశారు. కేవలం సరుకులు పంపించడం వరకే ఆగిపోకుండాఢ "ప్రభాకర్ కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానుఢ పిల్లల చదువులకు ఎలాంటి ఇబ్బంది రానివ్వంఢ ధైర్యంగా ఉండండి" అంటూ సమ్మయ్య గౌడ్ ఫోన్ ద్వారా గద్దల సునీతకు, పిల్లలకు ఇచ్చిన భరోసా ఆ కుటుంబానికి కొత్త జీవన ధైర్యాన్ని ఇచ్చింది. ఆ మాటలు విన్న గ్రామస్తులు సైతం కంటతడి పెట్టారు. సామాజిక సేవ అంటే అవసరంలో ఉన్న వారి కన్నీరు తుడవడం, ఆకలితో ఉన్న కుటుంబానికి అన్నం పెట్టడం, అనాథలైన పిల్లలకు భవిష్యత్తుపై నమ్మకం కల్పించడం అనే విషయాన్ని సమ్మయ్య గౌడ్ మరోసారి తన సేవా కార్యక్రమాల ద్వారా నిరూపించారని గ్రామ పెద్దలు కొనియాడుతున్నారు. ప్రస్తుతం సమాజంలో చాలామంది ప్రచారాల కోసం సేవలు చేస్తున్న తరుణంలోఢ ఎలాంటి ఆర్భాటం లేకుండా, గత 18 సంవత్సరాలుగా నిజమైన మానవత్వంతో పనిచేస్తున్న "సమ్మి గౌడ్ ఫౌండేషన్" సేవలు ఆదర్శప్రాయమని దళిత సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. "సమ్మయ్య గౌడ్ లాంటి వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరంఢ ఇలాంటి మనుషుల వల్లే ఇంకా మానవత్వం బ్రతికే ఉంది" అంటూ గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు మంద ప్రవీణ్, తండ సంపత్, పలుస సునీతా వెంకన్న, జర్నలిస్ట్ లు రవి చంద్ర, మంద విక్రమ్, నలగుర్తి ఉప్పలయ్య, మంద విక్రమ్, పలుస రాకేష్, పోలేపాక ఉప్పలయ్య, మంద శ్రీనివాస్, మంద సాయిబాబు, అన్నపాక వెంకన్న, గద్దల విజేందర్, మంద ప్రవీణ్, పందుల నాగేంద్రబాబు, గద్దల హరీష్, అజిత్ కుమార్, శ్రావణ్, భరత్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. తమ కష్టసమయంలో దేవుడిలా స్పందించి నెలరోజుల సరుకులు పంపించిన చిలువేరు సమ్మయ్య గౌడ్‌కు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులకు ప్రభాకర్ భార్య గద్దల సునీత కన్నీటి కళ్లతో కృతజ్ఞతలు తెలిపారు. ఉప్పరపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఈ మానవత్వపు ఘటన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. "సాయం అంటే ఇదేఢ సేవ అంటే ఇదేఢ" అంటూ గ్రామ ప్రజలు సమ్మయ్య గౌడ్ సేవా తత్వాన్ని హృదయపూర్వకంగా కొనియాడుతున్నారు.



## పీఎఫ్ చందాదారులకు శుభవార్త..
## త్వరలో వాట్సాప్ సేవలు

ఈపీఎఫ్ఓ చందాదారులకు శుభవార్త. ప్రావిడెంట్ ఫండ్ సంబంధిత సేవల కోసం త్వరలో వాట్సాప్ సేవలను ఈపీఎఫ్ఓ అందుబాటులోకి తేనుంది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది వాట్సాప్‌ను వినియోగిస్తున్నారని, ఈ నేపథ్యంలో దీని ద్వారా ఎంతోమందికి చేరువ కావడం సులువవుతుందని కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. ఈపీఎఫ్ఓ చందదారుల వెసులుబాటు కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పీఎఫ్ బ్యాలెన్స్, చివరి ఐదు లావాదేవీలు, క్లెయిమ్ స్టేటస్ వంటి వివరాలను వాట్సాప్ ద్వారా తెలుసుకోచ్చు. గ్రీన్ టిక్ మార్కు కలిగిన ఈపీఎఫ్ఓ వాట్సాప్ నెంబర్‌కు 'హలో' అని మెసేజ్ చేయడం ద్వారా ఈ సేవలు పొందవచ్చు. యూఏఎన్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా ఈ సేవలు లభిస్తాయి. ఈపీఎఫ్ఓకు సంబంధించిన సందేశాలు కూడా స్థానిక భాషల్లో ఎప్పటికప్పుడు అందుకోవచ్చు. ఆటోమేటెడ్ సిస్టం ద్వారా వాట్సాప్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. నెల రోజుల్లోపు ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మరోవైపు, యూపీఐ ద్వారా పీఎఫ్ నిల్వలను ఉపసంహరించుకునే వెసులుబాటు కూడా త్వరలో అందుబాటులోకి రానుందని కేంద్రమంత్రి తెలిపారు. లావాదేవీలు నిర్వహించేందుకు యూపీఐ పిన్ అవసరమవుతుందని అన్నారు. బ్యాంకు ఖాతాలో జమ అయిన మొత్తాన్ని ఏటీఎం లేదా యూపీఐ ద్వారా తీసుకోవచ్చని తెలిపారు. ఈ సేవలు అందుబాటులోకి వస్తే 7 కోట్లమంది ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని కేంద్రమంత్రి అన్నారు.

# ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన చెక్కు అందజేత

## బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్బిఐ మేనేజర్



అశ్వాపురం మండలంలోని మనుబోతుల పాడు గ్రామానికి చెందిన ఏనిక సారయ్య అశ్వాపురం ఎస్ బీ ఐ బ్యాంకులో ఖాతా తెరిచినపుడు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద సంవత్సరానికి 20 రూపాయల ప్రీమియం చెల్లించాడు. సారయ్య కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతనికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద మంజూరైన రెండు లక్షల రూపాయల డెత్ క్లైమ్ ఇన్సూరెన్స్ చెక్కును మృతుడి తండ్రి ఏనిక ముత్తయ్యకు మంగళవారం ఎస్ బీ ఐ మేనేజర్ మనోజ్ అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మనోజ్ మాట్లాడుతూ,ఎస్ బీ ఐ బ్యాంకు నందు అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరు కూడా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకానికి కేవలం సంవత్సరానికి 20 రూపాయలు మాత్రం కట్టి మీ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించవచ్చని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని అశ్వాపురం మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# డోర్నకల్‌లో డ్రగ్ డెన్‌లపై పోలీసుల విస్తృత తనిఖీలు.

## డాగ్ స్క్వాడ్ సహాయంతో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహణ.



మహబూబాబాద్ జిల్లా పోలీసు అధికారి డాక్టర్ శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డోర్నకల్ పట్టణంలో మత్తు పదార్థాల నియంత్రణపై పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మంగళవారం ఉదయం డోర్నకల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి నేతృత్వంలో డాగ్ స్క్వాడ్ సహాయంతో గంజాయి అడ్డాలు, డ్రగ్ డెన్‌లు, మత్తు పదార్థాల వినియోగ కేంద్రాలను గుర్తించేందుకు ప్రత్యేక కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించారు.అనుమానాస్పద ప్రాంతాల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ డ్రగ్ డెన్‌లు, గంజాయి అడ్డాలు సమాజానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ వ్యవస్థ, సామాజిక శాంతి భద్రతలను దెబ్బతీస్తుందని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువత చదువు, ఉద్యోగం, కుటుంబ బాధ్యతల పట్ల నిర్లక్ష్యం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇలాంటి కేంద్రాల చుట్టూ చోరీలు, గొడవలు, అక్రమ రవాణా వంటి నేరాలు పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొంటూ, యువతను సరైన మార్గంలో నడిపించేందుకు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్నేహితులు కలిసి బాధ్యత తీసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలన కోసం పోలీసు శాఖ తరచూ ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తుందని అధికారులు వెల్లడించారు.

# తమ సమస్యను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం



తమ సమస్యలు పరిష్కరించేంతవరకు తమ విధులను నిర్వహించబోమని. అలాగే తమ సమ్మెకు అధికారులు సహకరించాలని చంద్రుగొండ ఐకెపి మహాలక్ష్మి మండల సమైక్య వివోఏ ఎస్ లు విజ్ఞప్తి చేశారు. మంగళవారం చంద్రుగొండ ఐకెపి కార్యాలయంలో సీసీ ఆధ్వర్యంలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన సీనియర్ సిఆర్పిల పర్యవేక్షణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఐబి శిక్షణ తరగతులు జరుగుతుండగా మండల వివోఏఎస్ సభ్యులు అడ్డుకొని నిరసన తెలిపారు. వివోఏఎస్ లు పాత్ర లేకుండా సమావేశాలు నిర్వహించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మండల సమైక్య వివోఏఎస్ సభ్యులు మాట్లాడుతూ... తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీ నుంచి సమ్మె చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా స్థానిక ఐకెపి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తమకు కనీసం వేతనం రూ 20 వేలు గా నిర్ణయించాలని. అలాగే తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. అర్హత కలిగిన వారందరినీ సీసీలుగా గుర్తింపు కల్పించాలని, రూ 20 లక్షల సాధారణ ఆరోగ్య భీమా అందించాలని, 58 జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు అమలు చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఓటు హక్కు పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా యూనిట్ పిలుపు.**

**భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు.**

**ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా యూనిట్ ప్రజలకు పిలుపునిచ్చింది.**



దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల పరిశీలన, సవరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పార్టీ నాయకులు సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరిస్తున్న సమయంలో ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని కోరారు. అవసరమైతే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, విద్యుత్ బిల్లు, బ్యాంక్ పాస్‌బుక్ వంటి గుర్తింపు పత్రాలను సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కోల్పోవడం అంటే తమ స్వరాన్ని కోల్పోవడమేనని, అందుకే నిర్లక్ష్యం చేయకుండా ఎన్నికల అధికారులతో సహకరించాలని బీఎస్పీ జిల్లా యూనిట్ విజ్ఞప్తి చేసింది.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, ఆ హక్కులను పరిరక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలు చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "మీ ఓటు మీ భవిష్యత్తుడ మీ ఓటు మీ గౌరవండ మీ ఓటు మీ రాజ్యాంగ హక్కు" అని బీఎస్పీ జిల్లా ఈసీ మెంబర్ ఎడ్ల శ్రీను పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వెంటనే తమ ఓటరు వివరాలను పరిశీలించుకొని అవసరమైన సవరణలు చేయించుకోవాలని సూచించారు.

# ఉచిత మెడికల్ క్యాంపు ను సర్పంచ్ ప్రారంభించారు



:- పోకల గూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఆది కర్మయోగి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమాన్ని సర్పంచ్ గుగులోతు బాబు నాయక్, ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు రక్తపోటు, షుగరు, జ్వరాలు, గుండె సంబంధిత వ్యాధులపై వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ ఈ రాము మాట్లాడుతూ... ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షలు చేయించుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్య సమస్యలు ఉండవన్నారు. ఈ వైద్య శిబిరానికి గ్రామానికి చెందిన మహిళలు వృద్ధులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను సద్వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, మండల పంచాయతీ అధికారి ఖాన్, ఉప సర్పంచ్ వై లక్ష్మి, కమిటీ హెల్త్ ఆఫీసర్ బి హరికృష్ణ, హెల్త్ సూపర్వైజర్ ఎస్ పూర్ణారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సిస్టర్ రమ్య, ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హత్యా యత్నం కేసులో నిందితుడి అరెస్ట్

–హసన్పర్తి మండల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఏ. మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని వంగపహాడ్ గ్రామానికి చెందిన నిందితుడు గుండె బోయిన రాకేశ్ తండ్రి వెంకటేష్ (25) కులం యాదవ, వృత్తి కూలీ అను వ్యక్తి డిగ్రీ ఫెయిల్ అయ్యి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటూ మద్యం, జల్సాలకు అలవాటు పడి నిందితుని ఇంటికి కొద్ది దూరంలో నివసించే కోరే కుమారస్వామి అనే వ్యక్తి కుటుంబంతో తరుచుగా గొడవలు పడుతూ వారిపై పగ పెంచుకొని ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో నిందితుని ఇంట్లో రెండు కత్తులు దాచిపెట్టి అవకాశం కోసం ఎదురు చూస్తూ, వంగపహాడ్ గ్రామంలో కురుమ కుల సంఘం అద్వర్యంలో కురుమ కులస్తులు భీరన్న స్వామి కళ్యాణం ఉత్సవాలు జరుగుతుండగా, తేది 17.05.2026 రోజున రాత్రి 7.30 గంటలకు కోరే కుమారస్వామి ఇంటి వద్ద అతని బంధువులు, కుటుంబ సభ్యులు భోజనాలు చేస్తుండగా నిందితుడు వారి ఇంటి వద్దకు వెళ్లి మద్యం సేవిస్తూ కుమారస్వామి కొడుకు ఋషికేశ్ తో గొడవ పడి బీరు సీసా తో దాడి చేసి అడ్డు వెళ్ళిన కోరే కుమారస్వామి, అతని బంధువుపై కత్తులతో దాడి చేసి చంపాలని ప్రయత్నం చేయగా, నిందితునిపై హత్యా యత్నం కేసు నమోదు అయినది. గతంలో కూడా నిందితుడు రాకేశ్ పైన రెండు కేసులు ఉన్నాయి. తేది 19.05.2026 రోజున నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు హసన్ పర్తి ఇన్స్పెక్టర్ ఏ. మహేందర్ తెలిపారు. అదే విధంగా మండల ప్రజలు, యువత ఎలాంటి చట్ట వ్యతిరేక పనులు చేయకుండా సత్ప్రవర్తనతో ఉండాలని, ఒకవేళ ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పేలి మంటలు



నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డు లో గల మెటిల్డా స్కూల్ వద్ద ఉన్న 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడుతో ఎండ వేడికి ఒక్కసారిగా సాయంత్రం సమయంలో పేలి ట్రాన్స్ఫార్మర్ లోపల ఉన్న ఆయిల్ నేషనల్ హైవే 167 పై పడడంతో ట్రాన్స్ఫార్మర్ వద్ద ఒక్కసారిగా మంటలు అమ్ముకున్నాయి. మంటల్లోనే ట్రాన్స్ఫార్మర్ కాలింది. హుటాహుటిన విద్యుత్ శాఖ అధికారులు గంటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పి వెంటనే ఆ ట్రాన్స్ఫారంను రిపేర్ సెంటర్ కు తరలించారు. మరో ట్రాన్స్ఫారం ను తీసుకువచ్చి అధికారులు అమర్చారు. ట్రాన్స్ఫార్మర్ పేలిన సమయంలో రోడ్డుపైన ఆయిల్ చిల్లినప్పటికీ ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో తీవ్ర ప్రమాదం తప్పింది.

# ప్రమాదంలో కాలు కోల్పోయిన బాధితున్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సలో భాగంగా ఒక కాలును తొలగించాల్సి వచ్చిన సింగరేణి కార్మికుడు గోలి సందీప్ రెడ్డిని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరామర్శించారు. సెంటినరి కాలనీలోని సందీప్ రెడ్డి నివాసానికి వెళ్లిన నాయకులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, మాజీ జడ్పీటీసి మైదం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం సత్యనారాయణ పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ లో చోటు ఇవ్వాలి

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తులులో ఐదుగురు శ్రీ వైష్ణవులకు డైరెక్టర్లుగా చోటు ఇవ్వాలని శ్రీ వైష్ణవ సేవా సంఘం రాష్ట్ర బాధ్యులు మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఎన్నాళ్లుగానో శ్రీవైష్ణవ కులస్తులు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని, ఏ ప్రభుత్వంలోనైనా బ్రాహ్మణ పరిషత్ లో వైష్ణవులకు చోటు కల్పించలేదని వాపోయారు. దేవాదాయ శాఖపరిధిలో తాత్కాలికంగా పనిచేస్తున్న అర్చకులను రెగ్యులైజేషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి పీచర కృష్ణమాచార్యులు, గోవర్ధనగిరి జగన్నాథచార్యులు, రాష్ట్ర యువజన కార్యదర్శి గోవర్ధనగిరి ధీరజ్ కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# నీటి ఎద్దడిని తీర్చిన సర్పంచ్ గిరిజా



గ్రామంలోని నీటి ఎద్దడి సమస్యని మెట్టుపల్లి సర్పంచ్ దుగుట గిరిజ చంద్రయ్య తీర్చారు మెట్టుపల్లి గ్రామపంచాయతీలోని యేసయ్యపల్లెలో గోమాస బాబాజి ఇంటి దగ్గర నుండి తాళ్ళ జయరాం ఇంటి వరకు నీటి సమస్య ఉండడంతో గతంలో 2006 సంవత్సరంలో సర్పంచ్ దుగుటగిరిజ చంద్రయ్య బోర్ వేయించగా అదే బోరుకు నేడు దుగుట గిరిజ చంద్రయ్య మోటారు బిగించారు దీంతో ఏసాయపల్లెలోని నీటి సమస్య తీరిపోయింది కాలనీవాసులంతా నీటి సమస్యలు పరిష్కరించిన సర్పంచ్ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి సురేందర్, వార్డు మెంబర్లు మోహన్, మహేష్, వసుంధర. మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కురవిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ.

## రైతుల సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం : రైతుకమిషన్ సభ్యుడు మేక సునీల్ రెడ్డి.



కురవి మండల కేంద్రంలోనిలోని ఆంధ్రాబ్యాంక్ సొసైటీ, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర రైతుకమిషన్ సభ్యుడు మేక సునీల్ రెడ్డి (భూమి సునీల్) పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై రైతుకమిషన్ అధ్యయనం చేస్తోందని, అందులో భాగంగానే కురవి కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం కల్పించనుందని ఆయన పేర్కొన్నారు. కేంద్రాల్లో నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లను స్వయంగా పరిశీలించిన సునీల్ రెడ్డి రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోకూడదని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మిల్లర్లు ధాన్యంలో అధికంగా కోత విధిస్తున్నారని, లారీల కొరత మరియు రవాణా జాప్యం కారణంగా ధాన్యం తరలింపు ఆలస్యమై రోజుల తరబడి కేంద్రాల్లోనే వేచి ఉండాల్సి వస్తోందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రైతులు లేవనెత్తిన అన్ని సమస్యలను సమగ్రంగా ప్రభుత్వానికి నివేదిస్తామని మేక సునీల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దుర్గారావు, ఆర్ఐ లక్ష్మి, ఏవో నరసింహారావు, రైతులు మేక దామోదర్ రెడ్డి, బత్తిని నరసయ్య, బెడద వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య ఆశయ సాధనకు కార్మికుల పోరాటం కొనసాగాలి : ఎగ్మంటి ఎల్లారెడ్డి



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని మంగళవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగ్మంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కష్టజీవుల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. కార్మికులకు సరైన వేతనాలు, కనీస వేతనాల అమలు, కార్మిక చట్టాల పరిరక్షణలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. సీఐటీయూ తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు కొనసాగుతున్నాయని, సుందరయ్య ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, సీపీఎం వేములవాడ పట్టణ కార్యదర్శి ముక్తికాంతం అశోక్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లారపు ప్రశాంత్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హనుమంతు, నాయకులు సావనపల్లి శ్రీనివాస్, కీసర శ్రీనివాస్, బొట్టు శ్రీనివాస్, బొడ్డు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కిటకిటలాడిన బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది.

# పోతంగల్ మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సందీప్




– కామారెడ్డి జిల్లా పరిధిలోని పోతంగల్ మండలం గత తహసీల్దార్ విష్ణు స్థానంలో నూతన తహసీల్దార్ గా సందీప్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోతంగల్ మండల ప్రెస్ క్లబ్ కమిటీ ఎమ్మార్వో సందీప్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అర్జున్, ఉపాధ్యక్షుడు గంధపు దత్తు, యాదవరావు, లక్ష్మణ్, సురేష్ ,అజారుద్దీన్, శ్రీకాంత్, జన సంఘర్షణ, డి ఈ ఓ, సి ఓ మల్లేష్, అక్బర్ నగర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## దూలపల్లి 18వ వార్డ్ లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ..
# ఇళ్ల మధ్యలో మురుగు నీరు



– దూలపల్లి డివిజన్ పరిధిలోని హరిజన బస్తీలో గత వారం రోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని, జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసిన ఇటువైపు చూడడం లేదని చూస్తాం పంపిస్తామని మాటలు చెబుతూ కాలనీ వాసులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న సమస్యలనే పరిష్కరించలేని అధికారులు, నాయకులు ప్రజా సమస్యలను ఇంకా ఏదైనా ఇబ్బందులు వస్తే ఎలా పరిష్కరిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సమస్య పరిష్కరించకుండా వదిలేస్తే కాలనీవాసులు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, రోడ్లపై నడవడానికి కూడా సమస్య ఉందని చెప్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## లంబాడి ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి భూక్యా శంకర్ నాయక్ అరెస్ట్




బంజారాల ఆరాధదేవుడైన సద్గురు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట హైదరాబాద్ లోని బంజారా హిల్స్ లో ఏర్పాటు చేయాలని గిరిజనుల సంఘాల పిలుపు మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి కార్యక్రమంలో భాగంగా పేట్ బషీరాబాద్ పోలీసులు లంబాడీల ఐక్య వేదిక లైవ్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి భూక్య శంకర్ నాయక్ ను అతని నివాసంలో ఉదయం 5 గంటలకు హౌస్ అరెస్ట్ చేసి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. మీడియా సమావేశంలో కొంపల్లి భూక్య శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నిరంకుశ పరిపాలన వలన శ్రీశైలం నల్లమల్లా అడవులలోని మద్దిమడుగులో సద్గురు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. సద్గురు సేవలాల్ మహారాజ్ విగ్రహం హైదరాబాద్ బంజారాహిల్స్ లో 1000 కోట్ల రూపాయలతో ఎస్టీ కోటా ధార నిధులు ద్వారా విగ్రహ ప్రతిష్ట చేయాలని భూక్యా శంకర్ నాయక్ కోరడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డికి లంబాడీల మీద నిజంగా ఆయన కు ప్రేమ ఉంటే హైదరాబాదు నగరంలో విగ్రహ ప్రతిష్ట చేయాలి, లేనియెడల తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ జిఎంహెచ్ఎంసి ఎలక్షన్లో అదేవిధంగా రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీనీ భూస్థాపితం చేయడం ఖాయమని బంజారా లు సమయం గురించి వేచి చూస్తున్నారని అయినా హెచ్చరించారు. గిరిజన కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు మీకు చిత్తశుద్ధి ఉంటే హైదరాబాదులోనే మహారాజ్ విగ్రహాన్ని బంజారాహిల్స్ లో గాని హైదరాబాద్ చుట్టుపక్కల ఎక్కడైనా ఏర్పాటు చేయాలి లేనిపక్షంలో గిరిజన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు రాజీనామా చెయ్యాలనీ రానున్న రోజుల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడం జరుగుతుంది అని కొంపల్లి భూక్యా శంకర్ నాయక్ హెచ్చరించాడు.

## ఘనంగా శ్రీ దంపనబోయిన శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### జంట నగరాల శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



జంట నగరాల శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు, 277వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి దంపనబోయిన శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ, అవసరమైన వారికి సహాయం, సంఘ ఐక్యతకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దంపనబోయిన శ్రీనివాస్ సామాజిక సేవలో ఎప్పుడూ ముందుంటారని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో మరింత సేవా కార్యక్రమాలు చేపడతానని, 277వ డివిజన్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, పచ్చదనం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కుడుపుడి సత్తిబాబు (ఏపీ రాష్ట్ర శెట్టిబలిజ, గీత కార్పొరేషన్ చైర్మన్), చెల్లుబోయిన ప్రసాద్ (ప్రధాన కార్యదర్శి), పితాని శ్రీనివాస్ (కార్యనిర్వహణ కార్యదర్శి), యాంద్ర లోకేశ్వరరావు (కల్చరల్ సెక్రటరీ), కుడుపుడి శ్రీనివాసరావు (ఎగ్జిక్యూటివ్ సభ్యుడు), పెచ్చిటి దేవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## శేర్లింగంపల్లిలో 3.7 కేజీల గంజాయి పట్టివేత



– శేర్లింగంపల్లిలో గోప్పనపల్లి తాండ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ సిటీ సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆర్.హుస్సేన్, అసి ఫుల్ మియా అనే ఇద్దరు వ్యక్తుల వద్ద 3.7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరిని శేర్లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్టిఎఫ్ సిటీ వెంకటేశ్వర్లు తెలిపారు.

# దూల్పేట్ లో 1.630 కేజీల గంజాయి పట్టివేత



– దూల్పేట లోని జాలి హనుమాన్ మందిర్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ ఏ టీం సీఐ మహేష్ సిబ్బంది కలిసి 14-10-133 ఇంటిపై దాడి నిర్వహించి 1.630 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తోపాటు రూ.21,850 నగదును కూడా సీజ్ చేశారు. ఈ కేసులో అరవింద్ సింగ్ ను అరెస్ట్ చేశారు. ఇదే కేసులో మనీష్ అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసినట్లు సీఐ మహేష్ తెలిపారు. నిందితున్ని గంజాయిని నగదును దూల్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

– నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా నిర్మాణ్ సంస్థ సహకారంతో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుచున్నదని జిల్లా ఉపాధికల్పనాధికారి వందన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం 21, 22.05.2026 తేదీలలో మోడల్ కెరీర్ సెంటర్, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, హైదరాబాద్ నందు నిర్వహించబడునని తెలిపారు. ఈ శిక్షణలో కెరీర్ గోల్ సెట్టింగ్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, టీమ్ వర్క్, ఇంటర్పర్సనల్ స్కిల్స్, టైమ్ మేనేజ్ మెంట్, డిసిప్లిన్, రెజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, డిజిటల్ లిటరసీ, ఇంటర్నెట్ అవగాహన, ఫైనాన్షియల్ లిటరసీ, ఇండస్ట్రియల్ అవగాహన అలాగే సమస్యల పరిష్కారం, కస్టమర్ హ్యాండింగ్ , వర్క్ ఎథిక్స్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడును. ఈ బ్యాచ్ కు పరిమితంగా 20 నుండి 30 మంది అభ్యర్థులు మాత్రమే ఎంపిక చేయబడును. అందువల్ల ఆసక్తి గల నిరుద్యోగ యువత వెంటనే నమోదు చేసుకొని ఈ శిక్షణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాల ఆమె తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, హైదరాబాద్ నందు సంప్రదించాలని తెలిపారు.

## యు జి డీ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



– ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ 2 కాలనీ లోని నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ సహకారంతో డివిజన్ లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పోశెట్టిగౌడ్, నాగేష్ గౌడ్, అభిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని వరి ధాన్యం కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

– జిల్లాలోని వరి ధాన్యం కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి. మంగళవారం ఘట్కేసర్ మండలంలోని మాదారం ఏదిలాబాద్ గ్రామాలలో ధాన్యం సేకరణ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని లారీలు ధాన్యం సేకరణ కొనుగోలు కేంద్రానికి పంపించారని, ఇంకా ఎంత ధాన్యం ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం లోని తేమ శాతాన్ని అదేవిధంగా శుభ్రతను పరిశీలించారు. రైతులకు ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. రైతులు టార్పలిన్ సుత్తిలి బ్యాగులు అవసరమైన అంత లేవని అదేవిధంగా ట్రాన్స్పోర్ట్ లో ఆలస్యం జరుగుతుందని కలెక్టర్కు విన్నవించుకున్నారు. కలెక్టర్ స్పందిస్తూ రైతులకు అవసరమైన టార్పాలిన్ సుత్తిలి బ్యాగులు వెంటనే తెప్పించి రైతులకు అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 15 కేంద్రాలకు గాను 15 ప్యాడి క్లీనర్ మిషన్లను అందించాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులకు సూచించారు. ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు కేంద్రాలకు పంపించాలని అందుకు అవసరమైన లారీల ట్రాన్స్పోర్ట్ లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పరిశీలనలో సివిల్ సప్లై డిఎం సుగుణ బాయ్, డి సి ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ అధికారి చంద్రకళ, తహసీల్దార్ చంద్రశేఖర్, సంబంధిత అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇళ్ల పట్టాల పంపిణీలో జాప్యంపై లబ్ధిదారుల నిరసన



:– బీఆర్ఎస్ హయాంలో తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇచ్చినప్పటికీ పట్టాలు ఇవ్వలేదని బీర్కూర్లో పలువురు ఆందోళన చేశారు. బీఆర్ఎస్ హయాంలో తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇచ్చినప్పటికీ పట్టాలు, ఇవ్వలేదని బాధితులు వాపోయారు. ఈ మేరకు మంగళవారం బీర్కూర్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకుదిగారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ పట్టా పంపిణీ రోజు రెవెన్యూ అధికారులు మొక్కుబడిగా కొంతమందికి మాత్రమే సర్టిఫికెట్లు అందజేశారన్నారు. మిగిలిన వారికి ఇప్పటికీ పట్టా సర్టిఫికెట్లు ఇవ్వలేదని లబ్ధిదారులు ఆరోపించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి సుమారు 30 నెలలు గడిచినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో ముగ్గురు ఆర్డీవోలు, నలుగురు తహశీల్దార్లు మారినప్పటికీ పట్టాల పంపిణీ మాత్రం ముందుకు సాగలేదని నిరసన వ్యక్తం చేశారు. పట్టా సర్టిఫికెట్లు సిద్ధమై ఏళ్లు గడుస్తున్నప్పటికీ వాటిని పంపిణీ చేయకపోవడాన్ని నిరసిస్తూ లబ్ధిదారులంతా తహశీల్దార్ సవాయి సింగ్కు వినతిపత్రం అందజేశారు. వారం రోజుల్లోపు పెండింగ్‌లో ఉన్న పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే నిరాహార దీక్ష చేపట్టేందుకు వెనుకాడబోమని లబ్ధిదారులు హెచ్చరించారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## కుమార్తె పుట్టినరోజున అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల విరాళం



:– పిల్లల పుట్టినరోజు వచ్చిందంటే ఆ ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. బంధువులను, మిత్రులను, చుట్టుపక్కల వారిని పిలిచి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. వాస్తవానికి నిరుపేద వ్యక్తి సైతం తన పిల్లల పుట్టినరోజు కోసం కేకు, చికెను, మటన్ మద్యంతో ఈ వేడుకకు వేల రూపాయలు ఖర్చు చేస్తుంటారు. కానీ తన కూతురు పుట్టినరోజు సందర్భంగా వేడుకలకు ఆడంబరాలకు పోకుండా సాదాసీదాగా తన కూతురు పుట్టిన రోజు జరుపుకొని పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి కావాల్సిన కుర్చీలను విరాళంగా అందజేశారు. ఆ దంపతులు వీరిని ఆదర్శంగా తీసుకొని తమ పిల్లల పుట్టినరోజు సందర్భంగా అనాధ పాఠశాలలో, అనాధ ఆశ్రమంలో, ఈ వేడుకలు జరుపుకుంటే ఒక రోజైనా అక్కడ ఉంటున్న అనాధలకు కడుపునిండా భోజనం పెట్టినవాళ్లం అవుతాం అని, ఇలాంటి ఘటన పిల్లల పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా, సమాజానికి ఉపయోగపడేలా జరుపుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు. పెద్ద ఎడ్గి గ్రామానికి చెందిన అస్పత్ వార్ అరుణ్ శ్వేత దంపతులు. తమ కుమార్తె అద్వైత పుట్టినరోజును పురస్కరించుకొని పెద్ద ఎడ్గి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో వారు ప్రత్యేక వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాతయ్య వినోద్ మాజీ సర్పంచ్, సర్పంచ్ అనిల్, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, యమున, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని, అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు విరాళంగా ఇచ్చిన అరుణ్ – శ్వేత దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతూ, చిన్నారి అద్వైతకు పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేసి దీవించారు.

## బీర్కూర్ తండాలో చలివేంద్రం ప్రారంభం




– కామారెడ్డి జిల్లా పరిధిలోని బీర్కూర్ మండలం బీర్కూర్ తాండ సర్పంచ్ కాట్రోత్ దేవి సింగ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాట్రోత్ దేవి సింగ్ మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలని ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. గ్రామంలో స్వచ్ఛంద సేవ సంస్థలు కూడా తమ వంతు బాధ్యతగా చలివేంద్రాలను ఏర్పాటు చేసి వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చాలని ఆయన పిలుపునిచ్చారు. సంతకు వచ్చే గిరిజనులు సంత చేసుకునే చిరు వ్యాపారులు దాహం తీర్చుకునేందుకు డబ్బులు ఖర్చు చేసుకుంటున్న విషయాన్ని దృష్టిలో తీసుకొని సంకల్పంతో చలివేంద్రాన్ని కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకొవలని ఆయన కోరారు.

## కొంపల్లి ఆర్మీ భూముల ఆక్రమణపై ఫిర్యాదు



మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం కొంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 100లో ఉన్న ఆర్మీ ప్రభుత్వ భూములపై జరిగిన అక్రమ ఆక్రమణల విషయమై అకుల సతీష్ ఆయన బృందం కలెక్టర్ కి ఫిర్యాదు అందజేశారు. సుమారు 776 ఎకరాల ఆర్మీ భూమిలో దాదాపు 3.6 ఎకరాలను కొంతమంది వ్యక్తులు నకిలీ పత్రాలు, తప్పుడు రికార్డులు సృష్టించి ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆక్రమణదారులు కాంపౌండ్ వాల్స్, అంతర్గత రోడ్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి అక్రమ వెంచర్‌గా అభివృద్ధి చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో కొంతమంది రెవెన్యూ, జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తూ పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు. గతంలో ఈ అంశంపై ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రస్తుతం బయటపడుతున్న వివరాల ప్రకారం కొంతమంది ఎమ్మెల్యే అనుచరుల ప్రమేయం ఈ భూ స్కామ్‌లో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఒక ఎమ్మెల్యే సహకారం లేకుండా ఇంత పెద్ద స్థాయిలో ఆర్మీ భూముల ఆక్రమణ జరగడం సాధ్యం కాదని నల్ల జై శంకర్ గౌడ్, అకుల సతీష్ పేర్కొన్నారు. అలాగే ఆర్మీ, రెవెన్యూ, జిహెచ్ఎంసి సర్వే శాఖలతో కలిసి వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి, ఆక్రమణకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలను తొలగించి భూమిని తిరిగి ఆర్మీ శాఖకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. దేశ రక్షణకు సంబంధించిన ఆర్మీ భూముల ఆక్రమణ జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని పేర్కొంటూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పులి బాలరాం, మనీష్ నాగరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

## మంత్రి రఘు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వివేకానంద్



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం టిఆర్ఎస్ నాయకులు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మంత్రి రఘు కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వివేకానంద్. అనంతరం శాలువతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com